https://siddipettimes.com

# సిద్దిపేట టైమ్స్

తెలుగు దినపత్రిక

సంపుటి - 02 | సంచిక -347 | తెలంగాణ | సోమవారం | తేదీ: 25.05.2026 | ఎడిటర్ : మదూరి శ్రీరామ్ | పేజీలు 8 | వెల రూ.3




సీఎం రేవంత్‌రెడ్డితో తమిళనాడు మంత్రి విశ్వనాథన్ భేటీ 2లో..

# మద్దతు ధర ప్రకటనకే కేంద్రం పరిమితం

## ధాన్యం కొనుగోళ్లపై కేంద్ర ప్రభుత్వ తీరును నిలదీసిన మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

- తెలంగాణలో ఇప్పటికే 51 లక్షల టన్నుల ధాన్యం కొనుగోలు.. రూ.8,749 కోట్లు విడుదల
- మిల్లర్లు తరుగు పేరిట కటింగ్ చేస్తే కఠిన చర్యలు ఉంటాయని కలెక్టర్లకు ఆదేశం
- వచ్చే పది రోజుల్లో యుద్ధప్రాతిపదికన ధాన్యం సేకరణ పూర్తి చేయాలని పిలుపు

2లో..




సిద్దిపేట టైమ్స్, హైదరాబాద్, మే 24 : కేంద్ర ప్రభుత్వం ధాన్యం విషయంలో కేవలం మద్దతు ధర ప్రకటనకే పరిమితమవుతోందని రాష్ట్ర పౌరసరఫరాలశాఖ మంత్రి ఎన్.ఉత్తమ్‌కుమార్‌రెడ్డి విమర్శించారు. కేంద్రం ప్రకటించిన మద్దతు ధరకే తాము కొంటున్నా.. ఆ మొత్తం ధాన్యాన్ని కేంద్ర ప్రభుత్వం ఎందుకు తీసుకోవడం లేదో భాజపా నేతలు జవాబు చెప్పాలని నిలదీశారు. ఏడాదిలో రెండు సీజన్లు కలిపి తెలంగాణలో రూ.75 వేల కోట్ల విలువైన ధాన్యం దిగుబడి వస్తోందని, ఇందులో సుమారు రూ.45 వేల కోట్ల విలువైన ధాన్యాన్ని రాష్ట్ర ప్రభుత్వమే కొనుగోలు చేస్తోందని స్పష్టం చేశారు. ఆదివారం రబీ ధాన్యం సేకరణపై డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు, అధికారులతో కలిసి ఆయన వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.



# జూన్ 2 నుంచి ఇందిరమ్మ బీమా పథకం

- రాష్ట్రంలో 1.06 కోట్ల కుటుంబాలకు భద్రత కల్పించడమే లక్ష్యమని డిప్యూటీ సీఎం వెల్లడి
- ప్రభుత్వ విద్యా సంస్థల్లో అల్పాహారం, మధ్యాహ్న భోజన పథకాల అమలుకు నిర్ణయం
- తప్పుడు ప్రచారాలను తిప్పికొట్టేలా త్వరలోనే కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం

2లో..

సిద్దిపేట టైమ్స్, హైదరాబాద్, మే 24 : రాష్ట్ర అవతరణ వేడుకలను పురస్కరించుకుని జూన్ 2 నుంచి ప్రతిష్టాత్మక 'ఇందిరమ్మ బీమా' పథకాన్ని అమలు చేయనున్నట్లు ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క వెల్లడించారు. ఈ పథకం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా 1.06 కోట్ల కుటుంబాలకు ఎంతగానో ప్రయోజనం చేకూరనుందని తెలిపారు. ఆదివారం ఖమ్మం నగరంలోని పీఎస్ఆర్ గార్డెన్స్‌లో నిర్వహించిన స్తంభాద్రి పట్టణాభివృద్ధి సంస్థ (సుడా), ఖమ్మం జిల్లా గ్రంథాలయ సంస్థ నూతన చైర్మన్‌ల అభినందన సభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.



# తెలంగాణలో స్మార్ట్ మీటర్లు

- వ్యవసాయేతర కనెక్షన్లన్నింటికీ బిగించేందుకు కేబినెట్ ఆమోదం
- కేంద్ర ప్రభుత్వ ఆర్‌డీఎస్ఎస్ పథకంలో చేరేందుకు రేవంత్ రెడ్డి సర్కార్ నిర్ణయం
- గృహ, వాణిజ్య కేటగిరీల్లో ఏర్పాటు కానున్న ప్రీపెయిడ్ స్మార్ట్ మీటర్లు
- వ్యవసాయ కనెక్షన్లకు మినహాయింపు.. వినియోగదారులపై పడనురాని ఆర్థిక భారం

2లో..

సిద్దిపేట టైమ్స్, హైదరాబాద్, మే 24 : రాష్ట్రంలో వ్యవసాయ కనెక్షన్లు మినహా అన్ని రకాల విద్యుత్ కనెక్షన్లకు స్మార్ట్ మీటర్లు బిగించేందుకు తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన రీవ్యాంప్డ్ డిస్ట్రిబ్యూషన్ సెక్టార్ స్కీమ్ (ఆర్‌డీఎస్ఎస్) లో చేరాలన్న ప్రతిపాదనకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో సమావేశమైన మంత్రిమండలి ఆమోదముద్ర వేసింది. ఈ నిర్ణయం వల్ల రాష్ట్రవ్యాప్తంగా ఉన్న గృహ, వాణిజ్య అవసరాల విద్యుత్ కనెక్షన్లన్నింటికీ విడతలవారీగా ప్రీపెయిడ్ స్మార్ట్ మీటర్లను ఏర్పాటు చేయనున్నారు. కేబినెట్ సమావేశం ముగిసిన అనంతరం రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఈ నిర్ణయానికి సంబంధించిన వివరాలను వెల్లడించారు.

# కేసుల భయంతోనే మోదీకి రేవంత్ లొంగిపోయారు

- వ్యవసాయ మోటార్లకు ప్రీపెయిడ్ మీటర్ల ఏర్పాటుపై కేటీఆర్ ధ్వజం
- ఉచిత విద్యుత్తును రద్దు చేసేందుకే కాంగ్రెస్ ప్రభుత్వం కుట్ర
- హైడ్రా పేరుతో పేదల ఇళ్ల కూల్చివేత.. మూసీ ప్రక్షాళనపై విమర్శలు
- డిసెంబరు లేదా జనవరిలో జీహెచ్ఎంసీ ఎన్నికలు.. క్యాడర్‌కు పిలుపు

2లో..

సిద్దిపేట టైమ్స్, హైదరాబాద్, మే 24 : రాష్ట్రంలో ఉచిత విద్యుత్తును రద్దు చేసే కుట్రలో భాగంగానే వ్యవసాయ మోటార్లకు ప్రీపెయిడ్ స్మార్ట్ మీటర్లు పెట్టేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ఆరోపించారు. కేసుల భయంతో ప్రధాని మోదీ ఒత్తిడికి తలొగ్గి సీఎం రేవంత్‌రెడ్డి మంత్రివర్గంలో ఈ నిర్ణయం తీసుకున్నారని మండిపడ్డారు.




# పింఛను కోసం పడరాని పాట్లు

- అత్తను వీపున మోసుకుని 3 కిలోమీటర్లు నడిచిన కోడలు
- కేవైసీ అప్‌డేట్ కాకపోవడంతో 4 నెలలుగా ఆగినా పింఛను
- ఛత్తీస్‌గఢ్‌లో సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారిన హృదయవిదారక వీడియో
- వివరాలు నమోదు చేసి బకాయిలు అందజేసిన బ్యాంకు అధికారులు

2లో..



సర్‌గుజా : పింఛను సొమ్ము నాలుగు నెలలుగా అందకపోవడంతో ఓ గిరిజన మహిళ 90 ఏళ్ల వృద్ధురాలైన తన అత్తను వీపున మోస్తూ మూడు కిలోమీటర్ల దూరం నడిచి బ్యాంకుకు వెళ్లాల్సి వచ్చింది. బ్యాంకు కేవైసీ నిబంధన గురించి సరైన అవగాహన లేకపోవడం, సంబంధిత వివరాలు సమర్పించకపోవడంతోనే వారికి ఈ దుస్థితి ఎదురైంది. ఛత్తీస్‌గఢ్‌లోని సర్‌గుజా జిల్లా మనిపత్ బ్లాక్‌లో చోటుచేసుకున్న ఈ హృదయవిదారక ఘటనకు సంబంధించిన వీడియో ప్రస్తుతం సామాజిక మాధ్యమాల్లో తీవ్రంగా వైరల్‌గా మారింది.



# నదిలో ఆల్చిప్పల వేటకు వెళ్లి ఒకే కుటుంబంలో 8 మంది మృతి

- తత్తెహక్కలు నదిలో కొట్టుకుపోయిన 11 మంది.. ముగ్గురు సేఫ్
- ఘటనా స్థలం నుంచి 7 గురు మహిళలు, ఒక పురుషుడి మృతదేహాలు లభ్యం
- మరో ముగ్గురి ఆచూకీ కోసం కొనసాగుతున్న గాలింపు చర్యలు

2లో..

బెంగళూరు : కర్ణాటకలోని తత్తెహక్కలు నదిలో వేటకు దిగిన ఒకే కుటుంబానికి చెందిన 11 మంది గల్లంతయ్యారు. ఈ ప్రమాదంపై సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే ఘటనా స్థలానికి చేరుకొని, స్థానిక జాలర్ల సాయంతో గాలింపు చర్యలు చేపట్టారు. నదిలో నుంచి ఇప్పటివరకు ఎనిమిది మంది మృతదేహాలను వెలికితీశారు. మృతుల్లో ఏడుగురు మహిళలు, ఒక పురుషుడు ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. నది ప్రవాహంలో కొట్టుకుపోయిన మిగిలిన వారి ఆచూకీ కోసం గాలింపు చర్యలు ముమ్మరంగా కొనసాగుతున్నాయి.

# ఫల్తాలో బీజేపీ ఘన విజయం



- 2011 తర్వాత తొలిసారిగా తృణమూల్‌కు షాక్
- ఫల్తా అసెంబ్లీ స్థానాన్ని కైవసం చేసుకున్న బీజేపీ
- 1.09 లక్షల భారీ మెజారిటీతో గెలిచిన దేబాంగ్షు పాండా
- పోటీ నుంచి వైదొలిగి నాలుగో స్థానానికి పడిపోయిన టీఎంసీ అభ్యర్థి

2లో..

కోల్ కత్తా : పశ్చిమ బెంగాల్‌లోని ఫల్తా నియోజకవర్గంలో భారతీయ జనతా పార్టీ (భాజపా) ఘన విజయం సాధించింది. ఇటీవల ఇక్కడ జరిగిన రీపోలింగ్‌కు సంబంధించిన కౌంటింగ్‌ను ఆదివారం నిర్వహించారు. ఈ ఎన్నికల్లో భాజపా అభ్యర్థి దేబాంగ్షు పాండా 1,49,666 ఓట్లు సాధించి, 1,09,021 ఓట్ల భారీ మెజారిటీతో విజయం సాధించారు. దీంతో 2011 నుంచి వరుసగా తృణమూల్ కాంగ్రెస్ (టీఎమ్‌సీ) జయకేతనం ఎగురవేస్తున్న ఈ నియోజకవర్గం ఇప్పుడు కమలం పార్టీ వశమైంది. ఈ ఎన్నికల్లో తృణమూల్ అభ్యర్థి జహంగీర్ ఖాన్ రీపోలింగ్‌కు రెండు రోజుల ముందే తాను పోటీ నుంచి వైదొలుగుతున్నట్లు ప్రకటించడం గమనార్హం.

# తెలంగాణలో స్మార్ట్ మీటర్లు

**-వ్యవసాయేతర కనెక్షన్లన్నింటికీ బిగించేందుకు కేబినెట్ ఆమోదం**
**-కేంద్ర ప్రభుత్వ ఆర్‌డీఎస్‌ఎస్ పథకంలో చేరేందుకు రేవంత్ రెడ్డి సర్కార్ నిర్ణయం**
**-గృహ, వాణిజ్య కేటగిరీల్లో ఏర్పాటు కానున్న ప్రీపెయిడ్ స్మార్ట్ మీటర్లు**
**-వ్యవసాయ కనెక్షన్లకు మినహాయింపు.. వినియోగదారులపై పడనురాని ఆర్థిక భారం**

**సిద్దిపేట టైమ్స్, హైదరాబాద్, మే 24 :**

రాష్ట్రంలో వ్యవసాయ కనెక్షన్లు మినహా అన్ని రకాల విద్యుత్ కనెక్షన్లకు స్మార్ట్ మీటర్లు బిగించేందుకు తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన రీ వ్యాంప్డ్ డిస్ట్రిబ్యూషన్ సెక్టార్ స్కీమ్ (ఆర్‌డీఎస్‌ఎస్)లో చేరాలన్న ప్రతిపాదనకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో శనివారం సమావేశమైన మంత్రి మండలి ఆమోదముద్ర వేసింది. ఈ నిర్ణయం వల్ల రాష్ట్రవ్యాప్తంగా ఉన్న గృహ, వాణిజ్య అవసరాల విద్యుత్ కనెక్షన్లన్నింటికీ విడతలవారీగా ప్రీపెయిడ్ స్మార్ట్ మీటర్లను ఏర్పాటు చేయనున్నారు. కేబినెట్ సమావేశం ముగిసిన అనంతరం రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఈ నిర్ణయానికి సంబంధించిన వివరాలను మీడియాకు వెల్లడించారు. విద్యుత్ పంపిణీ వ్యవస్థను సాంకేతికంగా బలోపేతం చేయడం, సరఫరాలో జరుగుతున్న నష్టాలను గణనీయంగా తగ్గించడమే లక్ష్యంగా కేంద్రం ఈ పథకాన్ని అమలు చేస్తోందని ఆయన వివరించారు. ఈ సంస్కరణల ద్వారా విద్యుత్ రంగాన్ని మరింత జవాబుదారీగా మార్చవచ్చని ప్రభుత్వం భావిస్తోంది. అయితే, ఈ ఆర్‌డీఎస్‌ఎస్ పథకంలో చేరాలన్నది ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కొత్తగా తీసుకున్న నిర్ణయం కాదని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు. గత బీఆర్‌ఎస్ ప్రభుత్వ హయాంలోనే కేంద్ర విద్యుత్ శాఖ, తెలంగాణ ప్రభుత్వం, సదరన్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీల మధ్య దీనిపై త్రైపాక్షిక ఒప్పందం కుదిరిందని ఆయన గుర్తుచేశారు. నాటి ప్రభుత్వం ఆ ఒప్పందాన్ని ముందుకు తీసుకెళ్లలేదని, తాము మాత్రం అసెంబ్లీలో సుదీర్ఘంగా చర్చించిన తర్వాతే ప్రజా ప్రయోజనార్థం ఈ నిర్ణయం తీసుకున్నామని తెలిపారు. ఈ స్మార్ట్ మీటర్ల ఏర్పాటుకు అయ్యే ఖర్చును పూర్తిగా ప్రభుత్వాలే భరిస్తాయని, వినియోగదారులపై ఎలాంటి అదనపు ఆర్థిక భారం పడదని ప్రభుత్వం స్పష్టం చేసింది. మీటర్ల బిగింపునకు అయ్యే మొత్తం వ్యయంలో 60 శాతం నిధులను కేంద్ర ప్రభుత్వం గ్రాంట్ల రూపంలో సమకూర్చనుండగా, మిగిలిన 40 శాతం నిధులను రాష్ట్ర ప్రభుత్వం భరించనుంది. అదే సమయంలో, ఎట్టి పరిస్థితుల్లోనూ వ్యవసాయ కనెక్షన్లకు స్మార్ట్ మీటర్లు బిగించే ప్రసక్తే లేదని మంత్రి పొంగులేటి మరోసారి తేల్చిచెప్పారు. రాష్ట్రంలోని విద్యుత్ పంపిణీ సంస్థల (డిస్కంల) ఆదాయ, వ్యయాల మధ్య ఉన్న భారీ అంతరాన్ని తగ్గించి, వాటిని ఆర్థిక సంక్షోభం నుంచి గట్టెక్కించడం ఈ పథకం యొక్క ప్రధాన ఉద్దేశం. కాగా, స్మార్ట్ మీటర్ల ఏర్పాటు వల్ల కరెంట్ బిల్లులు పెరుగుతాయనే అపోహలను అధికారులు తోసిపుచ్చారు. విద్యుత్ ఛార్జీల పెంపు అనేది పూర్తిగా రాష్ట్ర విద్యుత్ నియంత్రణ మండలి (ఈఆర్‌సీ) పరిధిలోనే ఉంటుందని, మీటర్ల ఏర్పాటుకు, ఛార్జీల పెంపునకు ఎలాంటి ప్రత్యక్ష సంబంధం లేదని అధికారులు స్పష్టం చేశారు.

# మద్దతు ధర ప్రకటనకే కేంద్రం పరిమితం

**-ధాన్యం కొనుగోళ్లపై కేంద్ర ప్రభుత్వ తీరును నిలదీసిన మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి.**
**-తెలంగాణలో ఇప్పటికే 51 లక్షల టన్నుల ధాన్యం కొనుగోలు.. రూ.8,749 కోట్లు విడుదల.**
**-మిల్లర్లు తరుగు పేరిట కటింగ్ చేస్తే కఠిన చర్యలు ఉంటాయని కలెక్టర్లకు ఆదేశం.**
**-వచ్చే పది రోజుల్లో యుద్ధప్రాతిపదికన ధాన్యం సేకరణ పూర్తి చేయాలని పిలుపు.**

**సిద్దిపేట టైమ్స్, హైదరాబాద్, మే 24 :**




కేంద్ర ప్రభుత్వం ధాన్యం విషయంలో కేవలం మద్దతు ధర ప్రకటనకే పరిమితమవుతోందని రాష్ట్ర పౌరసరఫరాలశాఖ మంత్రి ఎన్.ఉత్తమ్‌కుమార్‌రెడ్డి విమర్శించారు. కేంద్రం ప్రకటించిన మద్దతు ధరకే తాము కొంటున్నా.. ఆ మొత్తం ధాన్యాన్ని కేంద్ర ప్రభుత్వం ఎందుకు తీసుకోవడం లేదో భాజపా నేతలు జవాబు చెప్పాలని నిలదీశారు. ఏడాదిలో రెండు సీజన్లు కలిపి తెలంగాణలో రూ.75 వేల కోట్ల విలువైన ధాన్యం దిగుబడి వస్తోందని, ఇందులో సుమారు రూ.45 వేల కోట్ల విలువైన ధాన్యాన్ని రాష్ట్ర ప్రభుత్వమే కొనుగోలు చేస్తోందని స్పష్టం చేశారు. ఆదివారం రబీ ధాన్యం సేకరణపై డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు, అధికారులతో కలిసి ఆయన వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ప్రస్తుత రబీ సీజన్‌లో రాష్ట్రప్రభుత్వం ఇప్పటికే 51 లక్షల టన్నుల ధాన్యం కొనుగోలు చేసి, రూ.8,749 కోట్లు రైతులకు విడుదల చేసిందని మంత్రి ఉత్తమ్ తెలిపారు. ఈ సీజన్‌లో మొత్తం 75 లక్షల టన్నుల వరకు కొనబోతుండగా.. కేంద్ర ప్రభుత్వం మాత్రం కేవలం 52 లక్షల టన్నుల కొనుగోలుకే అనుమతిచ్చిందని మండిపడ్డారు. రానున్న వారం, పదిరోజుల్లో ధాన్యం సేకరణను కలెక్టర్లు పూర్తి చేయాలని, కొనుగోలు కేంద్రాల్లో ఉన్న 8.5 లక్షల టన్నుల ధాన్యాన్ని యుద్ధప్రాతిపదికన మిల్లులకు తరలించాలని ఆదేశించారు. వర్షానికి తడిసిన ధాన్యాన్ని సైతం కొనుగోలు చేసి బాయిల్డ్ రైస్‌మిల్లులకు తరలించాలని, కొనుగోళ్లపై వచ్చే తప్పుడు ప్రచారాలను అధికారులు వెంటనే ఖండించాలని స్పష్టం చేశారు. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మాట్లాడుతూ వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేసేందుకు హమాలీల సంఖ్యను పెంచుకోవాలని సూచించారు. గత ప్రభుత్వ హయాంలో రైతులకు నగదు చెల్లింపుల్లో నెలల తరబడి జాప్యం జరిగేదని, కానీ తమ కాంగ్రెస్ ప్రభుత్వంలో వెంటనే చెల్లింపులు చేస్తున్నామని వివరించారు. ఇదే సమయంలో పట్టణాల్లో వాయు కాలుష్య నివారణపై అవగాహన కల్పించాలన్నారు. వరి పంట కోసిన తర్వాత పొలాల్లో వ్యవసాయ వ్యర్థాలను కాల్చివేయకుండా రైతులకు తగిన జాగ్రత్తలు చెప్పాలని అధికారులను కోరారు. మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ వనపర్తి, నాగర్ కర్నూల్ జిల్లాల్లో లారీల కొరత వేధిస్తోందని, మిల్లర్లు తాలు, తరుగు పేరుతో 5 శాతం వరకు కటింగ్ చేస్తున్నారని సమావేశం దృష్టికి తెచ్చారు. మిల్లుల వద్ద లారీలు అన్‌లోడ్ కావడానికి 4 నుంచి 7 రోజులు పడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై మంత్రి ఉత్తమ్ స్పందిస్తూ.. రైతులను నిలువునా ముంచే మిల్లర్లు, వ్యాపారులపై కఠిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్లను ఆదేశించారు. రవాణా సమస్యను అధిగమించేందుకు అవసరమైతే ఇసుక, సిమెంటు పరిశ్రమల లారీలను కూడా వాడుకోవాలని సూచించారు. సివిల్ సప్లైస్ సీఎస్ రామకృష్ణారావు మాట్లాడుతూ అంచనాల కంటే ధాన్యం అధికంగా వస్తోందని, సమస్యలున్న జిల్లాలపై కలెక్టర్లు ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. ప్రభుత్వ యంత్రాంగం ఎంతో కష్టపడుతోందని, చివర్లో ఎక్కడా చెడ్డపేరు రాకుండా రాబోయే పదిరోజుల్లో సేకరణ ప్రక్రియను ముగించాలని చెప్పారు. ధాన్యం కొనుగోళ్లపై తప్పుడు ఆరోపణలు వస్తే వాస్తవాలను ప్రజలకు వివరించాలని, జిల్లా ఇన్‌ఛార్జి మంత్రుల దృష్టికి కూడా వివరాలను తీసుకెళ్లాలని అధికారులకు స్పష్టం చేశారు. ఈ సమావేశంలో పలువురు ప్రభుత్వ విప్‌లు, ఎమ్మెల్యేలు, రైస్‌మిల్లర్ల సంఘం నేతలు పాల్గొన్నారు.




# కేసుల భయంతోనే మోదీకి రేవంత్ లొంగిపోయారు

**-వ్యవసాయ మోటార్లకు ప్రీపెయిడ్ మీటర్ల ఏర్పాటుపై కేటీఆర్ ధ్వజం**
**-ఉచిత విద్యుత్తును రద్దు చేసేందుకే కాంగ్రెస్ ప్రభుత్వం కుట్ర**
**-హైడ్రా పేరుతో పేదల ఇళ్ల కూల్చివేత.. మూసీ ప్రక్షాళనపై విమర్శలు**
**-డిసెంబరు లేదా జనవరిలో జీహెచ్ఎంసీ ఎన్నికలు.. క్యాడర్‌కు పిలుపు**

**సిద్దిపేట టైమ్స్, హైదరాబాద్, మే 24 :**

రాష్ట్రంలో ఉచిత విద్యుత్తును రద్దు చేసే కుట్రలో భాగంగానే వ్యవసాయ మోటార్లకు ప్రీపెయిడ్ స్మార్ట్ మీటర్లు పెట్టేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ఆరోపించారు. కేసుల భయంతో ప్రధాని మోదీ ఒత్తిడికి తలొగ్గి సీఎం రేవంత్‌రెడ్డి మంత్రివర్గంలో ఈ నిర్ణయం తీసుకున్నారని మండిపడ్డారు. ఆదివారం అంబర్‌పేట నియోజకవర్గ భారాస కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. నాడు కేంద్రం రూ.30 వేల కోట్ల రుణాన్ని ఆపినా కేసీఆర్ ఉచిత విద్యుత్తును కొనసాగించారని గుర్తుచేశారు. అదానీ, అంబానీ సంస్థలు ఈ మీటర్లను అమర్చనున్నాయని, బిల్లులు కట్టకపోతే సరఫరా నిలిచిపోతుందని హెచ్చరించారు. నగర అభివృద్ధిని గాలికొదిలేసి ఫ్యూచర్ సిటీ అంటూ రేవంత్‌రెడ్డి ప్రజలను మోసం చేస్తున్నారని కేటీఆర్ ఎద్దేవా చేశారు. కేసీఆర్ హయాంలో జరిగిన అభివృద్ధి పనులను ఇప్పుడు ప్రారంభించడం తప్ప ఈ ప్రభుత్వం కొత్తగా చేసిందేమీ లేదన్నారు. భారాస పదేళ్లలో లక్ష డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు నిర్మిస్తే.. ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ఒక్క ఇల్లు కట్టకపోగా, హైడ్రా పేరుతో బుల్‌డోజర్లను పంపి వేలాది పేదల ఇళ్లను కూలగొట్టిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. భారీ వ్యయం లేకుండా కేవలం రూ.16 వేల కోట్లతో ఎవరికీ నష్టం కలగకుండా మూసీనదికి ఇరువైపులా రోడ్లను నిర్మించాలని ఆయన డిమాండ్ చేశారు. రాబోయే డిసెంబరు లేదా జనవరిలో జీహెచ్ఎంసీ ఎన్నికలు జరిగే అవకాశం ఉందని కేటీఆర్ స్పష్టం చేశారు. ఓటమి భయంతో భాజపా ఓట్లను తొలగించేందుకు సిద్ధమైందని, దీనిని అడ్డుకునేందుకు భారాస బూత్ స్థాయి ఏజెంట్‌లు క్షేత్ర స్థాయిలో క్రియాశీలకంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. పార్టీ డిజిటల్ సభ్యత్వ నమోదు అనంతరం కార్యకర్తలకు ప్రత్యేక శిక్షణ ఇస్తామని తెలిపారు. రాబోయే ఎన్నికల్లో కేవలం క్షేత్రస్థాయి పనితీరు సర్వే ఆధారంగానే టికెట్లు ఇస్తామని, పైరవీలు, సిఫార్సులకు ఎలాంటి చోటు లేదని కేటీఆర్ స్పష్టం చేశారు. ఈ సమావేశంలో పలువురు భారాస ముఖ్య నేతలు పాల్గొన్నారు.

# పింఛను కోసం పడరాని పాట్లు

**-అత్తను వీపున మోసుకుని 3 కిలోమీటర్లు నడిచిన కోడలు**
**-కేవైసీ అప్‌డేట్ కాకపోవడంతో 4 నెలలుగా అగినా పింఛను**
**-ఛత్తీస్‌గఢ్‌లో సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారిన హృదయవిదారక వీడియో**
**-వివరాలు నమోదు చేసి బకాయిలు అందజేసిన బ్యాంకు అధికారులు**



**సర్‌గుజా :** పింఛను సొమ్ము నాలుగు నెలలుగా అందకపోవడంతో ఓ గిరిజన మహిళ 90 ఏళ్ల వృద్ధురాలైన తన అత్తను వీపున మోస్తూ మూడు కిలోమీటర్ల దూరం నడిచి బ్యాంకుకు వెళ్లాల్సి వచ్చింది. బ్యాంకు కేవైసీ నిబంధన గురించి సరైన అవగాహన లేకపోవడం, సంబంధిత వివరాలు సమర్పించకపోవడంతోనే వారికి ఈ దుస్థితి ఎదురైంది. ఛత్తీస్‌గఢ్‌లోని సర్‌గుజా జిల్లా మనిపత్ బ్లాక్‌లో చోటుచేసుకున్న ఈ హృదయవిదారక ఘటనకు సంబంధించిన వీడియో ప్రస్తుతం సామాజిక మాధ్యమాల్లో తీవ్రంగా వైరల్‌గా మారింది. జంగల్‌పర గ్రామానికి చెందిన సుఖ్మానియా అనే మహిళ అత్తకు ప్రతి నెలా రూ.500 ప్రభుత్వ పింఛను వచ్చేది. గతంలో సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా తరఫున బ్యాంకు మిత్రగా పనిచేసే వ్యక్తి నేరుగా వారి ఇంటికే వచ్చి ఈ పింఛను డబ్బులను అందజేసేవారు. అయితే సాంకేతిక కారణాల వల్ల గత ఫిబ్రవరి నెల నుంచి ఆమెకు పింఛను రావడం పూర్తిగా నిలిచిపోయింది. దీంతో ఆందోళన చెందిన సుఖ్మానియా.. అధికారులను కలిసి సమస్యను వివరించడం కోసం శుక్రవారం నాడు తన అత్తను వీపుపై ఎక్కించుకుని కాలినడకన 3 కిలోమీటర్ల దూరంలో ఉన్న మనిపత్‌లోని బ్యాంకు శాఖకు చేరుకుంది. ఈ విషయంపై బ్యాంకు అధికారులు స్పందిస్తూ.. ఖాతాకు సంబంధించిన కేవైసీ (KYC) వివరాల నమోదులో జాప్యం జరగడం వల్లే పింఛను పంపిణీ ఆగిపోయిందని స్పష్టం చేశారు. బాధితురాలు బ్యాంకుకు చేరుకున్న వెంటనే సిబ్బంది ఆమె కేవైసీ వివరాలను కంప్యూటర్‌లో నమోదు చేశారు. అనంతరం సుఖ్మానియా అత్తకు అందాల్సిన గత నాలుగు నెలల పింఛను బకాయి సొమ్మును అక్కడికక్కడే పూర్తి స్థాయిలో అందజేసినట్లు బ్యాంకు అధికారులు వెల్లడించారు.

# జూన్ 2 నుంచి ఇందిరమ్మ బీమా పథకం

**-రాష్ట్రంలో 1.06 కోట్ల కుటుంబాలకు భద్రత కల్పించడమే లక్ష్యమని డిప్యూటీ సీఎం వెల్లడి**
**-ప్రభుత్వ విద్యా సంస్థల్లో అల్పాహారం, మధ్యాహ్న భోజన పథకాల అమలుకు నిర్ణయం**
**-తప్పుడు ప్రచారాలను తిప్పికొట్టేలా త్వరలోనే కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం**

**సిద్దిపేట టైమ్స్, హైదరాబాద్, మే 24 :**

రాష్ట్ర అవతరణ వేడుకలను పురస్కరించుకుని జూన్ 2 నుంచి ప్రతిష్టాత్మక 'ఇందిరమ్మ బీమా' పథకాన్ని అమలు చేయనున్నట్లు ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క వెల్లడించారు. ఈ పథకం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా 1.06 కోట్ల కుటుంబాలకు ఎంతగానో ప్రయోజనం చేకూరనుందని తెలిపారు. ఆదివారం ఖమ్మం నగరంలోని పీఎస్‌ఆర్ గార్డెన్స్‌లో నిర్వహించిన స్తంభాద్రి పట్టణాభివృద్ధి సంస్థ (సుడా), ఖమ్మం జిల్లా గ్రంథాలయ సంస్థ నూతన చైర్మన్‌ల అభినందన సభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలపై సామాజిక మాధ్యమాల్లో కొందరు తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. ఈ అసత్య ప్రచారాలను తిప్పికొట్టేందుకు, తాము చేపట్టిన ప్రజా సంక్షేమం, అభివృద్ధి పనులను వివరిస్తూ త్వరలోనే విస్తృతంగా ఇంటింటి ప్రచారం చేపడతామన్నారు. గతంలో కాంగ్రెస్ కండువా వేసుకొని గెలిచిన నాటి ఉమ్మడి ఖమ్మం జిల్లా ఎమ్మెల్యేలు వనమా వెంకటేశ్వరరావు, కందాళ ఉపేందర్‌రెడ్డి, హరిప్రియలు తమతో మాట్లాడుతుండగానే అప్పటి అధికార పార్టీలోకి ఫిరాయించారని భట్టి విక్రమార్క గుర్తుచేశారు. నాయకులు స్వార్థంతో పార్టీలు మారినా, జెండాలు మోసే నమ్మకమైన కార్యకర్తలెవరూ కాంగ్రెస్‌ను వీడలేదని స్పష్టం చేశారు. కష్టకాలంలో పార్టీని నమ్ముకున్న ప్రతి కార్యకర్తకు పార్టీలో, ప్రభుత్వంలో భవిష్యత్తులో సముచిత స్థానం కల్పించేందుకు తనవంతు కృషి చేస్తానని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. విద్యారంగానికి తమ ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని చెబుతూ.. ఈ విద్యా సంవత్సరం నుంచే ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు అల్పాహారం, ప్రభుత్వ జూనియర్ కళాశాలల విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రారంభించనున్నట్లు వివరించారు. అలాగే దేశంలో ఎక్కడా లేనివిధంగా రైతులకు అండగా నిలుస్తూ మక్కల కొనుగోళ్లు జరుపుతున్నామని చెప్పారు. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ.. పువ్వాళ్ల దుర్గాప్రసాద్ లాంటి నిజాయితీ గల మంచి మనిషికి పార్టీలో, ప్రభుత్వ పరంగా సముచిత స్థానం దక్కడం సంతోషకరమన్నారు. నిబద్ధతతో పనిచేసే నాయకులకు కాంగ్రెస్ ప్రభుత్వంలో ఎప్పుడూ తగిన గుర్తింపు ఉంటుందని చెప్పారు. ఈ అభినందన సభలో సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, ఎమ్మెల్యేలు రాందాస్‌నాయక్, మట్టా రాగమయి, ఎమ్మెల్సీ శంకర్‌నాయక్, గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, హస్తకళల సంస్థ చైర్మన్ నాయుడు సత్యం, డీసీసీ అధ్యక్షుడు నూతి సత్యనారాయణతో పాటు పలువురు ప్రజా ప్రతినిధులు, ముఖ్య నేతలు పాల్గొన్నారు.



# సీఎం రేవంత్‌రెడ్డితో తమిళనాడు మంత్రి విశ్వనాథన్ భేటీ

**-మంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత తొలిసారి హైదరాబాద్ రాక**
**-జూబ్లీహిల్స్‌లోని ముఖ్యమంత్రి నివాసంలో మర్యాదపూర్వక సమావేశం**
**-రాష్ట్ర మంత్రులు, పీసీసీ అధ్యక్షుడిని కలిసి చర్చించిన ఏఐసీసీ కార్యదర్శి**

**సిద్దిపేట టైమ్స్, హైదరాబాద్, మే 24 :**

ఇటీవల తమిళనాడులో మంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన కాంగ్రెస్ ఎమ్మెల్యే విశ్వనాథన్.. ఆదివారం హైదరాబాద్ జూబ్లీహిల్స్‌లోని ముఖ్యమంత్రి నివాసానికి వచ్చి సీఎం రేవంత్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ప్రస్తుతం ఆయన అఖిల భారత కాంగ్రెస్ కమిటీ (ఏఐసీసీ) తెలంగాణ రాష్ట్ర ఇన్‌ఛార్జ్ కార్యదర్శిగా సైతం సేవలు అందిస్తున్నారు. ఈ నేపథ్యంలోనే తెలంగాణ కాంగ్రెస్ శ్రేణులతో ఆయనకు ఉన్న అనుబంధం కారణంగా ఈ భేటీ ప్రాధాన్యత సంతరించుకుంది. తమిళనాడు కేబినెట్‌లో మంత్రి పదవి దక్కిన తర్వాత విశ్వనాథన్ తొలిసారి హైదరాబాద్‌కు వచ్చారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డితో పాటు రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, సీతక్క (ధనసరి అనసూయ), తెలంగాణ పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్‌లను ఆయన ప్రత్యేకంగా కలిశారు. ఈ నేతలందరితో విశ్వనాథన్ కాసేపు వివిధ రాజకీయ, పార్టీ సంస్థాగత విషయాలపై ముచ్చటించారు. తమిళనాడు ప్రభుత్వంలో మంత్రిగా కీలక బాధ్యతలు చేపట్టిన విశ్వనాథన్‌కు సీఎం రేవంత్‌రెడ్డితో పాటు రాష్ట్ర మంత్రులు, కాంగ్రెస్ సీనియర్ నేతలు హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు. రాబోయే రోజుల్లో ఆయన తన పదవిలో మరింత విజయవంతం కావాలని, తెలంగాణ కాంగ్రెస్ కమిటీతో ఉన్న సత్సంబంధాలు ఇలాగే కొనసాగాలని వారు ఆకాంక్షించారు.

# ఫల్తాలో బీజేపీ ఘన విజయం

**-2011 తర్వాత తొలిసారిగా తృణమూల్‌కు షాక్**
**-ఫల్తా అసెంబ్లీ స్థానాన్ని కైవసం చేసుకున్న బీజేపీ**
**- 1.09 లక్షల భారీ మెజారిటీతో గెలిచిన దేబాంగ్షు పాండా**
**-పోటీ నుంచి వైదొలిగి నాలుగో స్థానానికి పడిపోయిన టీఎంసీ అభ్యర్థి**

**కోల్ కత్తా :** పశ్చిమ బెంగాల్‌లోని ఫల్తా నియోజకవర్గంలో భారతీయ జనతా పార్టీ (భాజపా) ఘన విజయం సాధించింది. ఇటీవల ఇక్కడ జరిగిన రీపోలింగ్‌కు సంబంధించిన కౌంటింగ్‌ను ఆదివారం నిర్వహించారు. ఈ ఎన్నికల్లో భాజపా అభ్యర్థి దేబాంగ్షు పాండా 1,49,666 ఓట్లు సాధించి, 1,09,021 ఓట్ల భారీ మెజారిటీతో విజయం సాధించారు. దీంతో 2011 నుంచి వరుసగా తృణమూల్ కాంగ్రెస్ (టీఎంసీ) జయకేతనం ఎగురవేస్తున్న ఈ నియోజకవర్గం ఇప్పుడు కమలం పార్టీ వశమైంది. ఈ ఎన్నికల్లో తృణమూల్ అభ్యర్థి జహంగీర్ ఖాన్ రీపోలింగ్‌కు రెండు రోజుల ముందే తాను పోటీ నుంచి వైదొలుగుతున్నట్లు ప్రకటించడం గమనార్హం. అయితే నామినేషన్ల ఉపసంహరణ గడువు ముగిసిపోవడంతో ఈవీఎంలపై అభ్యర్థుల జాబితాలో ఆయన పేరు అలాగే ఉండిపోయింది. ఈ నేపథ్యంలో జరిగిన పోలింగ్‌లో జహంగీర్ ఖాన్‌కు కేవలం 7,783 ఓట్లు మాత్రమే రావడంతో ఆయన నాలుగో స్థానానికి పడిపోయారు. మరోవైపు సీపీఎం అభ్యర్థి శంభునాథ్ కుర్మి 40,645 ఓట్లతో రెండో స్థానంలో నిలవగా, కాంగ్రెస్ అభ్యర్థి అబ్దుర్ రజాక్ మొల్లా 10,084 ఓట్లతో మూడో స్థానాన్ని దక్కించుకున్నారు. గత ఏప్రిల్ 29న జరిగిన అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ఫల్తా నియోజకవర్గంలో పెద్ద ఎత్తున హింసాత్మక ఘటనలు చోటుచేసుకున్నాయి. దీంతో స్పందించిన ఎన్నికల సంఘం అక్కడ పోలింగ్‌ను రద్దు చేసి, మే 21న రీపోలింగ్‌కు ఆదేశించింది. కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్ల మధ్య జరిగిన ఈ రీపోలింగ్‌లో ఓటర్లు భారీగా తరలివచ్చి 86.11 శాతం ఓటింగ్‌ను నమోదు చేశారు.




# నదిలో ఆల్చిప్పల వేటకు వెళ్లి ఒకే కుటుంబంలో 8 మంది మృతి

**- తత్తెహక్కలు నదిలో కొట్టుకుపోయిన 11 మంది.. ముగ్గురు సురక్షితం**
**-ఘటనా స్థలం నుంచి 7 గురు మహిళలు, ఒక పురుషుడి మృతదేహాలు లభ్యం**
**-మిగిలిన ముగ్గురి ఆచూకీ కోసం కొనసాగుతున్న గాలింపు చర్యలు**

**బెంగళూరు :** కర్ణాటకలోని తత్తెహక్కలు నదిలో వేటకు దిగిన ఒకే కుటుంబానికి చెందిన 11 మంది గల్లంతయ్యారు. ఈ ప్రమాదంపై సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే ఘటనా స్థలానికి చేరుకొని, స్థానిక జాలర్ల సాయంతో గాలింపు చర్యలు చేపట్టారు. నదిలో నుంచి ఇప్పటివరకు ఎనిమిది మంది మృతదేహాలను వెలికితీశారు. మృతుల్లో ఏడుగురు మహిళలు, ఒక పురుషుడు ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. నది ప్రవాహంలో కొట్టుకుపోయిన మిగిలిన వారి ఆచూకీ కోసం గాలింపు చర్యలు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. శనివారం రాత్రి ఆ ప్రాంతంలో భారీ వర్షం కురిసింది. సాధారణంగా వర్షాలు పడిన సమయంలో నదిలో ఆల్చిప్పలు విరివిగా దొరుకుతుంటాయి. ఈ క్రమంలోనే భత్కళ తాలూకా సిరాలి గ్రామానికి చెందిన ఒకే కుటుంబానికి చెందిన 14 మంది సభ్యులు ఉదయం 10 గంటల సమయంలో ఆల్చిప్పల వేట కోసం నదిలోకి దిగారు. అయితే దురదృష్టవశాత్తూ అదే సమయంలో నదిలో నీటి ప్రవాహం ఒక్కసారిగా పెరగడంతో ప్రమాదం సంభవించింది. నది ఉధృతి పెరగడంతో మొదట వారిలో ముగ్గురు వ్యక్తులు ప్రవాహంలో కొట్టుకుపోయారు. వారిని కాపాడేందుకు కుటుంబంలోని మిగిలిన సభ్యులు ప్రయత్నించగా.. ఆ ప్రయాసలో వారు కూడా ప్రవాహ వేగానికి కొట్టుకుపోయారు. ప్రమాదాన్ని గమనించిన స్థానిక జాలర్లు వెంటనే నదిలోకి దిగి ముగ్గురిని ప్రాణాలతో సురక్షితంగా రక్షించగలిగారు. అప్పటికే మిగిలిన వారు నీటిలో మునిగి గల్లంతయ్యారు. ఈ ఘోర ప్రమాదంపై పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నారు.







# మన్యంకొండలో వైభవంగా తిరుచ్చి సేవ

**-సాంప్రదాయ రీతిలో చైర్మన్ అళహరి మధుసూదన్ కుమార్ ఆధ్వర్యంలో పూజలు**

**-అలంకరణలో భక్తకోటికి దర్శనం ఇచ్చిన స్వామివారు**

**సిద్దిపేట టైమ్స్ దేవరకద్ర**

మహబూబ్ నగర్ జిల్లాలోని ప్రధాన దేవాలయమైన మన్యంకొండ శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో శనివారం రాత్రి స్వామి వారి తిరుచ్చి సేవ పవిత్ర పూజా కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. దేవాలయంలో ప్రతి శనివారం రాత్రి స్వామివారి తిరుచ్చి సేవ కార్యక్రమాన్ని నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది. అందులో భాగంగానే ఈ పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా శోభాయమానంగా అలంకరించిన తిరుచ్చి వాహనంపై స్వామివారిని దేవస్థానం పురవీధుల గుండా ఊరేగించారు. పురోహితుల వేదమంత్రాలు, సన్నాయి వైద్యాలు, కాగడాల వెలుతురు, భక్తుల హరినా మశ్చరణల మధ్య స్వామి వారి సేవ ముందుకు కదిలింది. ఈ సందర్భంగా దేవాలయంలోని రథ ఆధ్వర్యంలో అళహరి రామకృష్ణ ఆధ్వర్యంలో స్వామివారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం స్వామివారిని తిరిగి మళ్ళీ తిరుచ్చి వాహనంపై గర్భగుడిలోకి ఊరేగింపుగా తీసుకెళ్లి ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు తదితర పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారు తిరుచ్చి వాహనంపై అలంకరణలో ఊరేగుతూ భక్తకోటికి దర్శనం ఇచ్చారు. ఈ దృశ్యాన్ని చూసి భక్తులు తన్మయం చెందారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మన్, వంశపారంపర్య ధర్మకర్త అళహరి మధుసూదన్ కుమార్, అళహరి రామకృష్ణ ,ఈఓ శ్రీనివాస రాజు, ప్రధాన పూజారులు రాజేష్, నరసింహయ్య పర్యవేక్షకుడు నిత్యానంద చారి, దేవస్థానం పురహితులు, సిబ్బంది, వివిధ ప్రాంతాలనుండి తరలివచ్చిన భక్తులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# EAPCET శ్రీచైతన్య శ్రీచక్ర విద్యార్థుల ప్రభంజనం




సిద్ధిపేటలోని శ్రీ చైతన్య స్కూల్ (శ్రీ చక్ర IPL బ్రాంచ్)లో 2023-24 బ్యాచ్‌లో SSC పూర్తి చేసిన విద్యార్థులు TG EAPCETలో అద్భుత ప్రతిభ కనబరిచి విశిష్ట ఫలితాలు సాధించారు. లుక్కా అక్షయ్ గుణ 60వ ర్యాంక్, అక్షర మల్పాని 85వ ర్యాంక్, మోర వర్ష 148వ ర్యాంక్, కదుర్ల మణి శంకర్ 204వ ర్యాంక్, పాలేపు ఆశ్రిత 290వ ర్యాంక్, ప్రణయ్ బొజ్జ 715వ ర్యాంక్, గంప అనుశ్రీ 743వ ర్యాంక్, జంగా శ్రీ హర్షిణి 790వ ర్యాంక్, అనిలేష్ మంగళపల్లి 1189వ ర్యాంక్ సాధించి ప్రతిభను చాటుకున్నారు.అదేవిధంగా 5000 లోపు 24 మంది, 10000 లోపు 32 మంది విద్యార్థులు ర్యాంకులు సాధించడం మా సంస్థకు గర్వకారణం. ఈ సందర్భంగా Director శ్రీ విద్య గారు, AGM మధుసూదన్ రెడ్డి గారు, Principal N. పద్మ గారు మరియు ఇన్‌చార్జ్‌లు T. అనిల్, K. బాలకృష్ణ రెడ్డి, S. శ్రీకాంత్ గారు EAPCETలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అభినందిస్తూ, వారి విజయానికి కృషి చేసిన బోధనా సిబ్బందిని హృదయపూర్వకంగా ప్రశంసించారు.

# అపూర్వం.. అపురూపం

**-కౌకుంట్ల పూర్వ విద్యార్థుల సమ్మేళనం**

**సిద్దిపేట టైమ్స్ దేవరకద్ర**



మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గ పరిధిలోని కౌకుంట్ల మండల కేంద్రంలోని జెడ్పిహెచ్ఎస్ పాఠశాలలో 201011 ఏడాదిలో పదవ తరగతి పూర్తి చేసిన పూర్వ విద్యార్థులు ఆదివారం దేవరకద్ర మండలంలోని లక్ష్మీ పల్లి సమీపంలో ఉన్న భవాని రిసార్టులో పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించారు. పూర్వ విద్యార్థుల సమ్మేళనం భాగంగా ముందుగా సరస్వతి విగ్రహానికి పూల మాలలు వేసి జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం విద్యార్థులకు పాఠాలు బోధించి స్వర్గస్తులైన గణిత శాస్త్ర ఉపాధ్యాయులు నాగేందర్ మరణించడంతో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అనంతరం పూర్వ విద్యార్థులకు పాఠాలు బోధించిన ఉపాధ్యాయులను శాలువాలతో సన్మానించి జ్ఞాపికలను అందజేశారు. అనంతరం పూర్వ విద్యార్థులు పాఠశాలలో చదివిన రోజులను గుర్తు చేసుకున్నారు. పాత జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. ప్రస్తుతం జీవితంలో తాము చేస్తున్న అంశాలను ఉపాధ్యాయులకు వివరించారు. పూర్వ విద్యార్థులు కొన్ని ఏళ్ల తర్వాత కలుసుకోవడం చాలా సంతోషంగా ఉందని ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రామలింగం ఉపాధ్యాయులు రాజశేఖర్, సతీష్, రాములు, కొండన్న, సల్మాన్ రాజు, నీలిమ, ప్రసన్న, అరుణ జ్యోతి, శ్రీనివాసులుతో పాటు పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశా లలో పాల్గొన్న ఎమ్మెల్యే సతీమణి



**సిద్దిపేట టైమ్స్ దేవరకద్ర**

మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గం చిన్న చింతకుంట మండలం కురుమూర్తి లో ఆదివారం ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశ కార్యక్రమాలలో దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి (జిఎంఆర్) సతీమణి జి. కవితా మధుసూదన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు తమ కుటుంబం తరపున నూతన వస్త్రాలను అందజేసి ఆమె శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మే 25 నుంచి 30 వరకు "మహిళా ఆర్థిక వారోత్సవం" నిర్వహణ

**- అన్ని శాఖల అధికారులు సమన్వయంతో కార్యక్రమాలను విజయవంతం చేయాలి**

**— జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్**

**సిద్దిపేట్ టైమ్స్ మెదక్ ప్రతినిధి మే 24**



మే 25 నుంచి 30 వరకు "మహిళా ఆర్థిక వారోత్సవం" నిర్వహించాలని జిల్లా కలెక్టర్ అధికారులకు సూచించారు.ఆదివారం కలెక్టరేట్లోని మినీ సమావేశ మందిరంలో జిల్లా అధికారులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ..రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా మే 25 నుండి 30 వరకు జిల్లాలో "మహిళా ఆర్థిక వారోత్సవం" నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. మహిళల ఆర్థిక అభివృద్ధి, స్వయం ఉపాధి అవకాశాల విస్తరణ, స్వయం సహాయక సంఘాల బలోపేతం లక్ష్యంగా ఈ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. జిల్లా వ్యాప్తంగా మున్సిపల్ కమిషనర్లు, సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో కార్యక్రమాలను సమర్ధవంతంగా నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. మహిళా సంఘాల ఆర్థిక పురోగతికి దోహదపడే విధంగా అవగాహన కార్యక్రమాలు, రుణ మేళాలు, మార్కెటింగ్ అవకాశాలు, నైపుణ్యాభివృద్ధి శిక్షణలు నిర్వహించనున్నట్లు తెలిపారు. మే 25న అన్ని ALFs, TLFs స్థాయిలో ప్రత్యేక సమావేశాలు నిర్వహించి మహిళా ఆర్థిక వారోత్సవంపై అవగాహన కల్పించనున్నారు. గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాల్లోని SHGs, ALFs సభ్యులతో సమావేశాలు ఏర్పాటు చేసి కార్యక్రమాలపై చర్చించనున్నారు.మే 26 నుండి 30 వరకు మహిళా సంఘాల ద్వారా ఉత్పత్తుల ప్రదర్శనలు, బ్యాంక్ లింకేజీ కార్యక్రమాలు, రుణ మేళాలు, డిజిటల్ లావాదేవీలపై అవగాహన, మార్కెటింగ్ అవకాశాలపై శిక్షణ కార్యక్రమాలు నిర్వహించనున్నారు. మహిళా వ్యాపారవేత్తలకు అవసరమైన రిజిస్ట్రేషన్లు, లైసెన్సులు, ప్రభుత్వ పథకాల అనుసంధానంపై ప్రత్యేక సహాయం అందించనున్నారు.మే 27న మహిళా వ్యాపారవేత్తలకు మున్సిపాలిటీలలో ప్రత్యేక కౌంటర్ల ద్వారా సేవలు అందించనున్నారు. మే 28న IMS కార్యక్రమాలపై అవగాహన, SHG మహిళల నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించనున్నారు. మే 29న రుణ మేళాలు, మహిళా సంఘాలకు ఆర్థిక సహాయం, SHGs కు రుణాల మంజూరు కార్యక్రమాలు చేపట్టనున్నారు. మే 30న PMFME పథకం కింద క్రెడిట్ లింక్ సబ్సిడీ రుణాలపై ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించి అర్హులైన మహిళా సంఘాలకు ప్రయోజనాలు కల్పించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. మహిళల ఆర్థిక స్వావలంబనకు దోహదపడే ఈ వారోత్సవ కార్యక్రమాలను అన్ని శాఖలు సమన్వయంతో విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ కోరారు.ఈ కార్యక్రమంలో డిఆర్డిఏ పిడి శ్రీనివాసరావు, మెప్మా పీడీ ఇందిరా, పంచాయతీరాజ్ ఈ నరసింహులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఎండలకు జాగ్రత్తగా ఉండండి

**- ప్రజలకు ఎమ్మెల్యే జిఎంఆర్ సూచన**

**సిద్దిపేట టైమ్స్ దేవరకద్ర**



ప్రస్తుతం ఎండలకు ప్రజలు జాగ్రత్తగా ఉండాలని మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గ ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి (జిఎంఆర్) ప్రజలకు సూచించారు. మధ్యాహ్నం 12 గంటల నుంచి 3 గంటల మధ్యలో సాధ్యమైనంత వరకు బయటకు వెళ్ళరాదని సూచించారు. అలాగే ఆల్కహాల్, టీ, కాఫీ, కార్బోనేటెడ్, సాఫ్ట్ డ్రింక్స్, షుగర్ పానీయాలకు దూరంగా ఉండాలన్నారు. సాల్ట్ ఎక్కువగా ఉన్న పదార్థాల జోలికి వెళ్ళరాదన్నారు. పగలు కాకుండా ఉదయం సాయంత్రం వేళల్లో పనులకు వెళ్లేలా ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని సూచించారు. బయటికి వెళ్లేటప్పుడు తలకు క్యాప్, టవల్ ధరించాలన్నారు. సాధ్యమైనంత వరకు కాటన్ దుస్తులు ధరించాలని ఎమ్మెల్యే జిఎంఆర్ సూచించారు.

# అప్రమత్తంగా విధులు నిర్వహించాలి

**- నిర్లక్ష్యం వహిస్తే శాఖాపరమైన చర్యలు తప్పవు**


**- బక్రీద్ ప్రత్యేక చెక్‌పోస్టులను ఆకస్మికంగా తనిఖీ చేస్తున్న అదనపు ఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్**

**సిద్దిపేట్ టైమ్స్ మెదక్ ప్రతినిధి మే 24**

మెదక్ జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా అదనపు ఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ మఫ్టీలో, ప్రైవేట్ వాహనంలో తిరుగుతూ పోలీసు స్టేషన్లు, బక్రీద్ సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రత్యేక చెక్‌పోస్టులను ఆకస్మికంగా తనిఖీ చేస్తున్నారు. విధుల్లో అలసత్వం ప్రదర్శించే సిబ్బందిపై శాఖాపరమైన చర్యలు తీసుకుంటున్నారు. ఈ క్రమంలో ఆదివారం తూప్రాన్ టోల్‌గేట్ వద్ద ఏర్పాటు చేసిన ప్రత్యేక తనిఖీ కేంద్రాన్ని అదనపు ఎస్పీ ఆకస్మికంగా పరిశీలించారు. చెక్‌పోస్టు వద్ద వాహనాల తనిఖీ విధానం, రికార్డుల నిర్వహణ, సిబ్బంది పనితీరును పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయాలని, సంబంధిత అనుమతి పత్రాలు, రవాణా ధృవపత్రాలు తప్పనిసరిగా పరిశీలించాలని ఆదేశించారు. తనిఖీ చేసిన ప్రతి వాహనం వివరాలను రిజిస్టర్లలో నమోదు చేసి పారదర్శకంగా నిర్వహించాలని సూచించారు. అక్రమ రవాణా లేదా ఇతర చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని హెచ్చరించారు. చెక్‌పోస్టుల వద్ద విధులు నిర్వహించే సిబ్బంది ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని, నిర్లక్ష్యం ప్రదర్శిస్తే శాఖాపరమైన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. ముఖ్యంగా రాత్రి వేళల్లో విధులు నిర్వహించే సిబ్బంది ట్రాఫిక్ బ్యాటన్స్, రిఫ్లెక్టివ్ జాకెట్లు తప్పనిసరిగా వినియోగించాలని సూచించారు.








# చిన్నారిని ఆశీర్వదించిన గవినోళ్ల భాస్కర్ రెడ్డి

**సిద్దిపేట టైమ్స్ దేవరకద్ర**

మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గం పరిధిలోని చిరచింతకుంట మండల కేంద్రంలో ఎవన్ టివి రిపోర్టర్ శ్రీకాంత్ కుమార్తె పుట్టు చీర కార్యక్రమంలో ఆదివారం దేవరకద్ర నియోజకవర్గ ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి (జిఎంఆర్) సోదరుడు గవినోళ్ళ భాస్కర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా చిన్నారిని ఆయన ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# నిత్య ప్రసాద వితరణకు రెండు లక్షల 232 రూపాయల విరాళం

**సిద్దిపేట టైమ్స్ చేర్యాల ప్రతినిధి :**

కొమురవెల్లి మల్లికార్జున స్వామి ఆలయంలో నిర్వహిస్తున్న నిత్య ప్రసాద వితరణకు ముంబైకి చెందిన మడుపతి మల్లేష్ కవిత దంపతులు వారి తల్లిదండ్రులైన మడుపతి గంగారాం మడుపతి భీమవ పేరుమీద ఆదివారం రెండు లక్షల 232 రూపాయల మొత్తాన్ని విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు వారికి స్వామి వారి శేష వస్త్రం తో పాటు స్వామి వారి చిత్రపటాన్ని ప్రసాదాన్ని అందజేసి ఆశీర్వదించారు. అనంతరం ఆలయ పర్యవేక్షకుడు నీల చంద్రశేఖర్ వారికి వితరణకు సంబంధించిన రసీదును అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకుడు మహదేవుని మల్లికార్జున్, ముఖ్య అర్చకుడు మనోహర్ తదితరులు ఉన్నారు.




# ప్రతిభావంతులైన విద్యార్థులకు ఘన సన్మానం

**సిద్దిపేట టైమ్స్ చేర్యాల ప్రతినిధి :**

కొమురవెల్లి మండలంలోని మర్రి ముచ్చాల గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి, ఇంటర్మీడియట్ పరీక్షల్లో అత్యధిక మార్కులు సాధించి ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ఆదివారం NRM ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించి బహుమతులను ప్రధానం చేశారు. ఈ సందర్భంగా గ్రామ ఎస్సీ కాలనీ పాఠశాల విద్యార్థులకు పరిశుభ్రమైన తాగునీరు అందించేందుకు చుంచు ప్రదీప్ కుమార్ తన సొంత ఖర్చులతో వాటర్ ప్యూరిఫైయర్ ను బహుకరించారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ అధ్యక్షుడు నక్క నరేష్ రెడ్డి మాట్లాడుతూ పాఠశాల, గ్రామాభివృద్ధి కార్యక్రమాల్లో ఫౌండేషన్ సభ్యులు ఎప్పుడు ముందుంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ఫౌండేషన్ సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు.



# చల్మెడ లో సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ..

**సిద్దిపేట్ టైమ్స్ రామాయంపేట మే 24**

నిజాంపేట మండల పరిధిలోని చల్మెడ గ్రామానికి చెందిన చాకలి బాల్ నర్సవ్వ కు 60వేలు,చీకొటి కనకయ్య కు 22వేల సీఎంఆర్ఎఫ్ చెక్కులను గ్రామ కాంగ్రెస్ నాయకులు అందజేశారు. సీఎంఆర్ఎఫ్ చెక్కులకు సహకరించిన మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావుకు, గ్రామ ప్రజల తరపున ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బొమ్మన మల్లేశం, ఉప సర్పంచ్ ఆకుల మహేందర్, వార్డు సభ్యులు భాజా చంద్రం,మధు, తిరుపతి, గ్రామస్తులు తిరుమలయ్య, బైరయ్య, సురేష్, చంద్రం,తదితరులు పాల్గొన్నారు.




# బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

**- డాక్టర్ మోహన్ నాయక్..**

**సిద్దిపేట్ టైమ్స్ రామాయంపేట మే 24**

నిజాంపేట మండల కేంద్రంలో ఆదివారం గంగారపు అశోక్ (21) గత 15 రోజుల క్రితం అనారోగ్యంతో మరణించడం జరిగింది.ఇట్టి విషయాన్ని తెలుసుకున్న కాంగ్రెస్ నాయకులు ప్రముఖ సంఘ సేవకులు మీనాక్షి లీలా గ్రూప్ చైర్మన్ డాక్టర్ మోహన్ నాయక్ ఆదివారం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి 5 వేల రూపాయల ఆర్థిక సాయం అందించారు .ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పట్టణ అధ్యక్షులు కొమ్మట బాబు, మాజీ సర్పంచ్ కొమ్మట సత్యనారాయణ, పంజా మహేందర్, జెడ్ చెరువు సర్పంచ్ బాబు నాయక్,వై వెంకటేశం, భూమా గౌడ్,రాజునాయక్, బాలకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.




# చిలపల్లి వరుస చోరీల కేసులను ఛేదించిన మెదక్ పోలీసులు

**- కోటి ముప్పై ఐదు లక్షల విలువైన బంగారం, వెండి వస్తువుల రికవరీ**
**- విలువైన బంగారాన్ని బ్యాంక్ లాకర్లలో భద్రపరచుకోవాలి**
**- విశేషంగా కృషి చేసిన పోలీసు బృందాలకు రివార్డులు**
**- మెదక్ జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు**

**సిద్దిపేట్ టైమ్స్ మెదక్ ప్రతినిధి మే 24**

మెదక్ జిల్లా పెద్దశంకరంపేట మండలం చిలపల్లి గ్రామంలో వరుసగా జరిగిన చోరీల కేసులను మెదక్ జిల్లా పోలీసులు అత్యంత వేగంగా ఛేదించి నిందితులను అరెస్ట్ చేశారని మెదక్ జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు తెలిపారు. దొంగిలించబడిన భారీ మొత్తంలో బంగారం, వెండి వస్తువులను స్వాధీనం చేసుకున్నామని పేర్కొన్నారు. పూర్తి వివరాలను మీడియా సమావేశంలో వెల్లడిస్తూ...ఈ నెల 14వ తేదీ రాత్రి గ్రామంలోని తాళం వేసిన ఐదు ఇండ్లను లక్ష్యంగా చేసుకున్న దుండగులు తాళాలు పగులగొట్టి చోరీలకు పాల్పడ్డారు. సుమారు 109 తులాలు 9 గ్రాముల బంగారు ఆభరణాలు, రెండున్నర కిలోల వెండి వస్తువులు, రూ.19 వేల నగదు అపహరించారు. మరో ఇంట్లో మూడు తులాల బంగారం దొంగిలించారు. ఘటనపై కేసులు నమోదు చేసిన పోలీసులు దీనిని ప్రతిష్ఠాత్మకంగా తీసుకుని ఐదు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారు. సాంకేతిక ఆధారాలు, గూఢచారి సమాచారంతో నిందితులను గుర్తించి రామాయంపేట సమీపంలో చాకచక్యంగా పట్టుకున్నారు. నిందితుల వద్ద నుంచి 929.7 గ్రాముల బంగారం, 1.7 కిలోల వెండి వస్తువులను స్వాధీనం చేసుకున్నారు. ప్రధాన నిందితుడు జాదవ్ జైరాం నాయక్ అలియాస్ జెమ్లా నాయక్‌పై ఇప్పటికే పలు జిల్లాల్లో అనేక చోరీ కేసులు ఉన్నట్లు జిల్లా ఎస్పీ తెలిపారు. శంకరంపేటఏ పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన ఐదు కేసులతో పాటు కామారెడ్డి, నిజామాబాద్ జిల్లాల్లో జరిగిన మరో 12 కేసులను కూడా నిందితుడు ఒప్పుకున్నాడు. మొత్తం 17 కేసుల్లో అతడి ప్రమేయం ఉన్నట్లు వెల్లడించారు. మరో ఇద్దరు నిందితులు పరారీలో ఉండగా వారిని త్వరలో అరెస్ట్ చేస్తామని ఎస్పీ తెలిపారు.నిందితులను వేగంగా పట్టుకున్నందుకు బాధితులు రాములు, మాణిక్ రెడ్డి జిల్లా ఎస్పీతో పాటు కేసు దర్యాప్తు చేసిన పోలీసు సిబ్బందిని శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా బాధితుడు రాములు మాట్లాడుతూ తమ బంగారం మళ్లీ దొరుకుతుందని ఆశించలేదని, దొంగతనం జరిగినప్పటి నుంచి పోలీసులు అండగా నిలిచి ధైర్యం చెప్పారని తెలిపారు. రాత్రింబవళ్లు కష్టపడి కేసును ఛేదించిన పోలీసు శాఖకు కృతజ్ఞతలు తెలిపారు. తమ గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కేసులో విశేషంగా కృషి చేసిన ఐదు ప్రత్యేక బృందాల సిబ్బందికి రివార్డులు, నగదు పురస్కారాలు అందజేశారు. ప్రజలు ఇళ్లకు తాళాలు వేసి బయటకు వెళ్లే ముందు స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని, విలువైన బంగారాన్ని బ్యాంక్ లాకర్లలో భద్రపరచుకోవాలని అవగాహన కల్పించారు. అత్యవసర సహాయం కోసం డయల్ 100ను సంప్రదించాలని పోలీసులు తెలిపారు.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్, డీఎస్పీలు ప్రసన్న కుమార్, నరేందర్ గౌడ్, సీఐలు రేణుక రెడ్డి, జార్జ్, సందీప్ రెడ్డి, ఎస్ఐలు శంకర్, ప్రవీణ్ రెడ్డి, పోచయ్య, సీసీఎస్ బృందం, ఐటీ కోర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# దౌల్తాబాద్‌లో కొనసాగుతున్న ఉచిత అంబలి పంపిణీ



*** దాతల సహకారంతో విజయవంతంగా నిర్వహణ**

**దౌల్తాబాద్, మే 24 (సిద్దిపేట టైమ్స్):**

దౌల్తాబాద్ గ్రామంలో ప్రతిరోజు నిర్వహిస్తున్న ఉచిత అంబలి, రాగి జావా పంపిణీ కార్యక్రమానికి రోజురోజుకు ప్రజల ఆదరణ పెరుగుతోంది. గ్రామ ప్రజలకు వేసవి వేడిమి నుంచి ఉపశమనం కలిగించేందుకు చేపట్టిన ఈ సేవా కార్యక్రమానికి దాతలు ముందుకు వచ్చి సహకారం అందిస్తున్నారు. ఈ కార్యక్రమానికి ఆకర్షితులైన సిద్దిపేట జిల్లా రంగదాంపల్లి వాస్తవ్యులు శ్రీ పట్నంశెట్టి పరమేశ్వర్-వరలక్ష్మి దంపతులు కుటుంబ సభ్యులతో కలిసి ఆదివారం అంబలి పంపిణీకి దాతలుగా వ్యవహరించారు. శ్రీ బసవేశ్వరుని అనుగ్రహంతో ఉదయం నుంచి రాగి జావా పంపిణీ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబలి సేవించేందుకు వచ్చిన ప్రజలు, గ్రామ పెద్దలు దాత కుటుంబానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. సమాజ సేవా భావంతో ముందుకు వచ్చిన పరమేశ్వర్-వరలక్ష్మి దంపతుల కుటుంబంపై బసవేశ్వరుడు, పరమేశ్వరుని అనుగ్రహం ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు.




# పంట అవశేషాల దహనంపై గ్రామాల్లో విస్తృత అవగాహన కల్పించాలి....

**- డిప్యూటీ ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క**
**- సన్‌ఫ్లవర్ కొనుగోళ్లకు వెంటనే అవసరమైన ఏర్పాట్లు చేయాలి**
**- గంటల వ్యవధిలోనే రైతుల ఖాతాల్లో ధాన్యం చెల్లింపులు**
**- మే చివరి నాటికి ధాన్యం కొనుగోలు 100 శాతం పూర్తి చేయాలి : మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి**
**- ధాన్యం కొనుగోళ్లపై రాష్ట్ర పౌరసరఫరాల శాఖ నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న డిప్యూటీ ముఖ్యమంత్రి**

**సిద్దిపేట్ టైమ్స్ మెదక్ ప్రతినిధి మే 24**

పంట అవశేషాల దహనంపై గ్రామాల్లో విస్తృత అవగాహన కల్పించాలని డిప్యూటీ ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు.ఆదివారం ధాన్యం కొనుగోళ్లపై ఖమ్మం కలెక్టరేట్ నుంచి డిప్యూటీ ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, హైదరాబాద్ పౌర సరఫరాల సంస్థ కార్యాలయం నుంచి రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్‌కుమార్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, పౌరసరఫరాల శాఖ కమిషనర్ నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ సమావేశంలో మెదక్ కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్, జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు, జిల్లా అధికారులు,పోలీస్ అధికారులు, పాల్గొన్నారు. డిప్యూటీ ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ, యాసంగి2026 ధాన్యం కొనుగోళ్లను అనేక సవాళ్ల మధ్య కూడా విజయవంతంగా నిర్వహించిన పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డికి అభినందనలు తెలిపారు. ఈ ఏడాది భారీ స్థాయిలో వరి దిగుబడి వచ్చినప్పటికీ ఎలాంటి ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోళ్లు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు.ఇటీవల మంత్రివర్గం సన్‌ఫ్లవర్ పంట కొనుగోలుకు ఆమోదం తెలిపిందని, ఇందుకు అవసరమైన ఏర్పాట్లు వెంటనే చేయాలని అధికారులను ఆదేశించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా కొనుగోలు కేంద్రాల్లో అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించాలని సూచించారు.గతంలో రైతులకు ధాన్యం చెల్లింపులు నెలల తరబడి పెండింగ్‌లో ఉండి తీవ్ర ఇబ్బందులు ఎదురయ్యేవని, కానీ ప్రస్తుతం ప్రజా ప్రభుత్వ పాలనలో మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో గంటల వ్యవధిలోనే రైతుల ఖాతాల్లో చెల్లింపులు జరుగుతున్నాయని పేర్కొన్నారు.పర్యావరణ పరిరక్షణలో భాగంగా పంట అవశేషాలను పొలాల్లో కాల్చకుండా రైతుల్లో విస్తృత అవగాహన కల్పించాలని డిప్యూటీ సీఎం తెలిపారు. పంట అవశేషాల దహనం వల్ల వాయు కాలుష్యం పెరగడంతో పాటు అగ్ని ప్రమాదాలు సంభవించే అవకాశం ఉందని పేర్కొన్నారు.ప్రతి గ్రామంలో టామ్‌టామ్ ద్వారా రాబోయే 15 నుంచి 30 రోజుల పాటు విస్తృత ప్రచారం నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. అవగాహన కార్యక్రమాల అనంతరం కూడా పంట అవశేషాలను కాల్చితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేయాలని సూచించారు. మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి మాట్లాడుతూ, మే చివరి నాటికి ధాన్యం కొనుగోలు 100 శాతం పూర్తయ్యేలా జిల్లా కలెక్టర్లు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. స్థానికంగా ఉండే హమాలీలు, రవాణా సమస్యల పరిష్కారానికి మంత్రులు, ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. పౌరసరఫరాల శాఖ తరపున అవసరమైన ఖర్చులను రీయింబర్స్‌మెంట్ చేస్తామని తెలిపారు.100 శాతం పెండింగ్ రైస్ డెలివరీ పూర్తి చేసిన డిఫాల్ట్ రైస్ మిల్లర్ల నుంచి అండర్‌టేకింగ్ తీసుకుని ధాన్యం కేటాయింపు చేయాలని మంత్రి పేర్కొన్నారు.మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ, మంత్రివర్గం సన్‌ఫ్లవర్ కొనుగోలుకు ఆమోదం తెలిపిందని, అవసరమైన చర్యలు వెంటనే చేపట్టాలని అన్నారు. చివరి గింజ వరకు పంట కొనుగోలు జరిగేలా చూడాలని, వరి కొయ్యలను కాల్చకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ సమావేశంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి శ్రీనివాసరావు పౌరసరఫరాల శాఖ అధికారి నిత్యానంద, డీఎస్పీలు , రైస్ మిల్లుల యజమానులు , సివిల్ సప్లై జిల్లా మేనేజర్ ,సంబంధిత అధికారులు పాల్గొన్నారు.






## ఖరీఫ్‌కు ముందే ఎరువుల దందా?

# రైతులపై అదనపు భారం

* పాత స్టాక్‌కు కొత్త ధరలు.. కాంప్లెక్స్, డీఏపీపై అక్రమ వసూళ్ల ఆరోపణలు
* ఎరువులతో పాటు పురుగుమందులు, ఇతర బస్తాలు కొనాలంటూ ఒత్తిడి
* వ్యవసాయ శాఖ తనిఖీలు లేకపోవడంపై రైతుల ఆగ్రహం

**దౌల్తాబాద్ మే 24(సిద్దిపేట టైమ్స్):**

ఖరీఫ్ సీజన్ ప్రారంభం కాక ముందే దౌల్తాబాద్ మండలంలో ఎరువుల విక్రయాలపై రైతులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం కొన్ని కాంప్లెక్స్ ఎరువుల ధరలు పెంచిన నేపథ్యంలో, తమ వద్ద ఉన్న పాత స్టాక్‌ను కూడా కొత్త ధరల పేరుతో అధిక ధరలకు విక్రయిస్తున్నారని రైతులు ఆరోపిస్తున్నారు. ఇదే సమయంలో కొన్ని చోట్ల డీఏపీ ఎరువులను కృత్రిమ కొరత సృష్టించి అధిక ధరలకు అమ్ముతున్నారని చెబుతున్నారు. రాబోయే ఖరీఫ్ సాగు కోసం రైతులు ఇప్పటికే భూమి దుక్కి పనులు ప్రారంభించగా, విత్తనాలతో పాటు కాంప్లెక్స్ ఎరువులు కొనుగోలు చేస్తున్నారు. ఈ అవసరాన్ని అవకాశంగా మార్చుకుని కొందరు వ్యాపారులు ఎరువుల ధరలను తమ ఇష్టానుసారం పెంచుతున్నారని రైతులు వాపోతున్నారు. రైతుల కథనం ప్రకారం, గతంలో రూ.1400కు లభించిన 2020013 50 కిలోల కాంప్లెక్స్ ఎరువు బస్తాను ప్రస్తుతం రూ.1500 నుంచి రూ.1580 వరకు విక్రయిస్తున్నారు. అయితే వ్యాపారుల వద్ద ఉన్న స్టాక్ పాత ధరలకే కొనుగోలు చేసినదేనని, అయినప్పటికీ కొత్త ధరల పేరుతో అదనపు భారం మోపుతున్నారని ఆరోపిస్తున్నారు. అదేవిధంగా, ప్రభుత్వం డీఏపీ ధర పెంచలేదని రైతులు చెబుతున్నప్పటికీ, మార్కెట్లో కొరత ఉందనే కారణంతో రూ.1350 పరిధిలో ఉండాల్సిన బస్తాను రూ.1600 వరకు విక్రయిస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. గరిష్ట విక్రయ ధర కంటే ఎక్కువ ధరకు విక్రయించకూడదనే నిబంధనలు ఉన్నప్పటికీ, వాటిని పట్టించుకోవడం లేదని రైతులు అంటున్నారు. ఇక ఎరువుల కొనుగోలుకు వెళ్లిన రైతులకు అవసరం లేని పురుగుమందులు, ఇతర వ్యవసాయ సామగ్రిని కూడా తప్పనిసరిగా కొనుగోలు చేయాలంటూ షరతులు పెడుతున్నారని ఆరోపిస్తున్నారు. దీనిపై ప్రశ్నిస్తే "ఎరువులే లేవు.. వెళ్లిపోండి" అంటూ కొందరు వ్యాపారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ పరిస్థితులపై వ్యవసాయ శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో తనిఖీలు చేపట్టడం లేదని రైతులు విమర్శిస్తున్నారు. రైతులకు అవసరమైన సమయంలో ఎరువుల లభ్యత, ధరల నియంత్రణ, సరైన సలహాలు అందించాల్సిన అధికారులు స్పందించకపోవడంతో వ్యాపారులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఖరీఫ్ సీజన్ ముందు ఎరువుల విక్రయ కేంద్రాలపై ప్రత్యేక తనిఖీలు చేపట్టి, ఎంఆర్‌పీకి మించి విక్రయిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని రైతులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.




## ఎవరి కులం ఎంతో వారికంత వాటానినాదంతో

# జేఏసీ బహిరంగ సభకు పిలుపు

**జేఏసీ మండల నాయకుడు గూని నందు**

**దౌల్తాబాద్, మే 24 (సిద్దిపేట టైమ్స్) :**

"ఎవరి కులం ఎంతో వారికంత వాటా" అనే నినాదంతో జూన్ 5న సిద్దిపేట జిల్లా కేంద్రంలో నిర్వహించనున్న బీసీ, ఎస్సీ, ఎస్టీ జేఏసీ బహిరంగ సభను విజయవంతం చేయాలని జేఏసీ మండల నాయకుడు గూని నందు పిలుపునిచ్చారు. ఆదివారం రాయపోల్ మండల కేంద్రంలోని డా. బీఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద 'ఛలో సిద్దిపేట' కరపత్రాన్ని జేఏసీ నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సామాజిక న్యాయం, రాజ్యాధికార సాధన లక్ష్యంగా బీసీ, ఎస్సీ, ఎస్టీ జేఏసీ ఆధ్వర్యంలో ఈ సభను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. తెలంగాణలో కులాల జనాభా నిష్పత్తి ప్రకారం భూమి, సంపద, పరిశ్రమలు, రాజకీయాలు సహా అన్ని రంగాల్లో సమాన వాటా కల్పించాలని డిమాండ్ చేశారు. అట్టడుగు వర్గాల ఆత్మగౌరవం, హక్కుల సాధన కోసం ఈ ఉద్యమం కొనసాగుతుందని పేర్కొన్నారు. ఈ సభకు బీసీ, ఎస్సీ, ఎస్టీ జేఏసీ రాష్ట్ర చైర్మన్ విశారదన్ మహారాజ్ ముఖ్య అతిథిగా హాజరవుతారని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా జిల్లా కేంద్రాల్లో జరుగుతున్న బహిరంగ సభలు సామాజిక సమానత్వ పోరాటానికి నిదర్శనమన్నారు. జూన్ 5న సాయంత్రం 4 గంటలకు సిద్దిపేట ప్రభుత్వ బాలుర హైస్కూల్ మైదానంలోని సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ప్రాంగణంలో నిర్వహించే సభకు బహుజనులు, ప్రజాస్వామ్యవాదులు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచులు హనుమంతు రాజు, కొనింటి రాజు, జేఏసీ నాయకులు ప్రభాకర్, యాదగిరి, శ్రీకాంత్, నరేష్, అశోక్ పవన్, వేణు, మాసంపల్లి ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.



# లింగాయిపల్లి తండాలో అంగన్‌వాడీ పాఠశాల ప్రహరీ గోడ నిర్మాణానికి శ్రీకారం

**దౌల్తాబాద్, మే 24 (సిద్దిపేట టైమ్స్):**

దౌల్తాబాద్ మండల పరిధిలోని లింగాయిపల్లి తండా అంగన్‌వాడీ పాఠశాలలో ప్రహరీ గోడ నిర్మాణ పనులకు ఆదివారం శ్రీకారం చుట్టారు. స్థానిక సర్పంచ్ లక్యా ఆధ్వర్యంలో పనులను ప్రారంభించగా, గ్రామ ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రామస్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. చిన్నారుల భద్రతను దృష్టిలో ఉంచుకుని ఈ ప్రహరీ గోడ నిర్మాణాన్ని చేపట్టినట్లు సర్పంచ్ తెలిపారు. పాఠశాల చుట్టూ గోడ నిర్మాణం పూర్తయిన అనంతరం ఆవరణ మరింత సురక్షితంగా మారనుందని ఆయన పేర్కొన్నారు.ప్రహరీ గోడ నిర్మాణంతో పశువులు, అనవసర వ్యక్తులు పాఠశాల ప్రాంగణంలోకి ప్రవేశించకుండా అడ్డుకట్ట పడనుంది. దీంతో చిన్నారులు భయాందోళనలు లేకుండా ఆడుతూ పాడుతూ విద్యను అభ్యసించేందుకు అవకాశం కలుగుతుందని గ్రామస్థులు తెలిపారు. అలాగే పాఠశాల పరిశుభ్రత, క్రమశిక్షణ మెరుగుపడటంతో పాటు విద్యార్థుల్లో చదువుపట్ల ఆసక్తి మరింత పెరుగుతుందని గ్రామ పెద్దలు అభిప్రాయపడ్డారు. ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల్లో విద్యా అభివృద్ధికి తీసుకుంటున్న చర్యల్లో భాగంగానే ఈ నిర్మాణ పనులు చేపట్టినట్లు వారు తెలిపారు.



# జిల్లాలో 65 శాతం ధాన్యం కొనుగోలు ప్రక్రియ పూర్తి..

- పది రోజుల్లో కొనుగోలు ప్రక్రియను పూర్తి చేస్తాం.
- ముమ్మరంగా ధాన్యం కొనుగోలు.
- ప్రతి గింజను ప్రభుత్వం కొంటుంది..
- ఎప్పటికప్పుడు ధాన్యాన్ని మిల్లులకు తరలిస్తున్నాం..
- 10 కేంద్రాల్లో కొనుగోలు పూర్తి..
- 50134. రైతుల నుండి.ఇప్పటి వరకు 2,41,574.680 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు..
- ఇప్పటివరకు 34,460 రైతులకు. రూ.379.47 కోట్లు జమ..
- ధాన్యం నిలువ చేసేందుకు 10 ఇంటర్మీడియట్ గోడౌన్లు ఏర్పాటు
- వెంట వెంటనే రైతుల ఖాతాల్లో డబ్బులు జమ..
- రైతులు ఎలాంటి ఇబ్బందులు పడకుండా ప్రత్యేక దృష్టి..
- జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్

**సిద్దిపేట్ టైమ్స్ మెదక్ ప్రతినిధి మే 24**

ఇప్పటివరకు జిల్లాలో సుమారు 65 శాతం ధాన్యం కొనుగోలు ప్రక్రియ పూర్తి అయిందనీ, మిగిలిన కొనుగోళ్లను కూడా వచ్చే 10 రోజుల్లో పూర్తి చేయడానికి ప్రత్యేక కార్యచరణ రూపొందించామనిజిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. కొనుగోలు ప్రక్రియ పూర్తి చేసేందుకు యుద్ధ ప్రాతిపదికన అధికారులు పనిచేస్తున్నారని తెలిపారు. ధాన్యం కొనుగోలు విషయంలో రైతులు ఎలాంటి ఆందోళన చెందవద్దని పేర్కొన్నారు. కొనుగోలు కేంద్రానికి వచ్చిన ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని తెలిపారు.ఈ మేరకు ఆదివారం జిల్లా కలెక్టర్ ఒక ప్రకటన విడుదల చేశారు.రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా జిల్లా యంత్రాంగం, కొనుగోలు సంస్థలు, రైస్ మిల్లర్లు, రవాణా విభాగాలు సమన్వయంతో యుద్ధ ప్రాతిపదికన పనిచేస్తున్నాయని పేర్కొన్నారు. జిల్లాలో ఇప్పటివరకు 65 కొనుగోలు కేంద్రాల్లో కొనుగోళ్లు పూర్తి అయినట్లు కలెక్టర్ తెలిపారు. ఇప్పటి వరకు మొత్తం 50134. రైతుల నుండి.ఇప్పటి వరకు 2,41,574.680 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు.. చేసినట్టు వెల్లడించారు.34,460 రైతులకు. రూ.379.47 కోట్లు జమ.. చేసినట్లు తెలిపారు. మిగతా అమౌంటు ఒకటి రెండు రోజుల్లో రైతుల ఖాతాల్లో జమవుతాయని చెప్పారు. రైతులకు వెంట వెంటనే చెల్లింపులు జరిగేలా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. గత నాలుగు రోజుల్లోనే 44 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు జరిగిందని తెలిపారు. జిల్లాలో 10 ఇంటర్మీడియట్ గోడౌన్లు ఏర్పాటు చేసి ధాన్యం నిలువ చేసే విధంగా పటిష్ట చర్యలు తీసుకున్నామన్నారు . తద్వారా. కొనుగోలు వేగం పుంజుకుందని తెలిపారుకొనుగోలు కేంద్రాల్లో ధాన్యం నిల్వలు పేరుకుపోకుండా వెంటనే రైస్ మిల్లులకు తరలిస్తూ, లోడింగ్-అన్‌లోడింగ్ ప్రక్రియను వేగవంతం చేస్తున్నామని పేర్కొన్నారు. వర్షాల పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని ధాన్యం తడవకుండా కొనుగోలు కేంద్రాల్లో ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. అవసరమైన టార్పాలిన్లు, గన్నీ బ్యాగులు పూర్తి స్థాయిలో అందుబాటులో ఉంచడంతో పాటు అవసరమైతే అదనపు కేటాయింపులు కూడా చేపడుతున్నామని తెలిపారు. మరో 10 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా రోజువారీ లక్ష్యాల వారీగా మిగిలిన ధాన్యం కొనుగోళ్లు పూర్తి చేస్తామన్నారు. ధాన్యాన్ని వేగంగా మిల్లులకు తరలించడం, లారీలు.. ఇతర రవాణా వాహనాలను సమృద్ధిగా అందుబాటులో ఉంచడం, రైతులకు తాగునీరు, నీడ తదితర మౌలిక సదుపాయాలు కల్పించడం వంటి చర్యలు చేపడుతున్నామని కలెక్టర్ వివరించారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియను పూర్తిగా పారదర్శకంగా, వేగవంతంగా నిర్వహిస్తూ రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మిగిలిన ప్రక్రియను మరో 10 రోజుల్లో విజయ వంతంగా పూర్తి చేయడమే జిల్లా యంత్రాంగం ప్రధాన లక్ష్యమని జిల్లా కలెక్టర్ తెలిపారు. 24 గంటల పాటు అధికారులు అందుబాటులో ఉంటూ ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేస్తున్నామని జిల్లా యంత్రాంగం కొనుగోలు ప్రక్రియను సజావుగా నిర్వహిస్తున్నదని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు.



## పంట వ్యర్థాలను తగలబెట్టవద్దు




**- ఎస్సై జి. అరుణ్ కుమార్ విజ్ఞప్తి**

**దౌల్తాబాద్, మే 24(సిద్దిపేట టైమ్స్) :**

వరి కోత అనంతరం పొలాల్లో పంట వ్యర్థాలను తగలబెట్టకుండా రైతులు జాగ్రత్తలు పాటించాలని దౌల్తాబాద్ ఎస్సై జి. అరుణ్ కుమార్ విజ్ఞప్తి చేశారు. పంట వ్యర్థాలను కాల్చడం వల్ల పర్యావరణానికి తీవ్ర నష్టం కలుగుతుందని ఆయన తెలిపారు. హానికరమైన పొగ, విష వాయువులు గాలిలోకి విడుదలై ప్రజల ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం చూపుతాయని పేర్కొన్నారు. ముఖ్యంగా పిల్లలు, వృద్ధులు, పశువులకు శ్వాసకోశ సంబంధిత సమస్యలు వచ్చే ప్రమాదం ఉందన్నారు. పంట వ్యర్థాలను తగలబెట్టడం వల్ల నేలలోని సహజ పోషకాలు తగ్గిపోవడంతో భవిష్యత్‌లో పంట దిగుబడులు తగ్గే అవకాశం ఉందని తెలిపారు. రైతులు వ్యర్థాలను కాల్చకుండా కంపోస్ట్ తయారీకి, పశువుల మేతగా, సేంద్రియ ఎరువుల తయారీలో వినియోగించాలని సూచించారు.పంట వ్యర్థాల దహనాన్ని నివారించడం ద్వారా వాయు కాలుష్యాన్ని తగ్గించడంతో పాటు నేల ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని ఎస్సై తెలిపారు. రాబోయే తరాలకు స్వచ్ఛమైన పర్యావరణాన్ని అందించేందుకు ప్రతి రైతు బాధ్యతగా వ్యవహరించాలని కోరారు.

## పంట అవశేషాలను తగలబెట్టవద్దు: ఎస్ఐ కుంచం మానస విజ్ఞప్తి



**దౌల్తాబాద్, మే 24 (సిద్దిపేట టైమ్స్) :**

పంట కోత అనంతరం పొలాల్లో మిగిలిపోయే పంట అవశేషాలు, చెత్త, ఎండిన గడ్డి తదితరాలను తగలబెట్టవద్దని రాయపోల్ ఎస్ఐ కుంచం మానస రైతులకు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఆమె ఒక ప్రకటన విడుదల చేశారు. పంట అవశేషాలను కాల్చడం వల్ల భూమి సారవంతత తగ్గిపోవడంతో పాటు నేలలో ఉండే ఉపయోగకరమైన సూక్ష్మజీవులు, పురుగులు నశిస్తాయని ఆమె తెలిపారు. దీని ప్రభావంతో భవిష్యత్తులో పంట దిగుబడులు తగ్గే అవకాశం ఉందని పేర్కొన్నారు.అలాగే అగ్ని ప్రమాదాలు వేగంగా వ్యాపించి సమీపంలోని ఇళ్లు, గడ్డి వాములు, విద్యుత్ తీగలు మరియు ఇతర ఆస్తులకు నష్టం కలిగించే ప్రమాదం ఉందని హెచ్చరించారు.రైతులు పంట అవశేషాలను కాల్చకుండా వాటిని సేంద్రియ ఎరువులుగా లేదా కంపోస్టుగా వినియోగించుకోవాలని సూచించారు.



## ఇంద్రప్రియల్ గ్రామంలో వీధి కుక్కల దాడి

**– రెండు గేదలకు తీవ్ర గాయాలు**

**దౌల్తాబాద్ మే 24(సిద్దిపేట టైమ్స్)**

మండల పరిధిలోని ఇంద్రప్రియల్ గ్రామంలో ఆదివారం వీధి కుక్కల దాడిలో రెండు గేదలకు తీవ్ర గాయాలైన ఘటన చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన రైతు పోతరాజు సూర్య ప్రకాష్ ప్రతిరోజు మాదిరిగానే తన వ్యవసాయ పొలం వద్ద ఉన్న పశువులను క్రమం తప్పకుండా సంరక్షిస్తూ, వాటి ద్వారా వచ్చే ఆదాయంతో కుటుంబాన్ని పోషిస్తున్నారు. ఆదివారం ఉదయం కూడా పశువులకు నీరు పెట్టి మేత వేసిన అనంతరం, మధ్యాహ్నం భోజనం కోసం రైతు ఇంటికి వెళ్లిన సమయంలో ఈ ఘటన చోటుచేసుకుంది. అదే సమయంలో కట్టేసి ఉన్న గేదెలపై వీధి కుక్కలు దాడి చేసి రెండు గేదెలకు తీవ్ర గాయాలు చేశాయని రైతు తెలిపారు. గ్రామంలో వీధి కుక్కల నియంత్రణపై స్థానిక అధికారులు, గ్రామ సర్పంచ్ నిర్లక్ష్యం కారణంగానే ఇలాంటి ఘటనలు జరుగుతున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. పశువుల భద్రతపై తక్షణ చర్యలు తీసుకోవాలని రైతులు గ్రామ అధికారులను కోరుతున్నారు.







# ఘనంగా టీపీసీసీ అధ్యక్షుని జన్మదిన వేడుకలు..

**- ఆత్మ కమిటీ చైర్మన్ పూజల గోపికృష్ణ**

**సిద్దిపేట టైమ్స్, సిద్దిపేట, మే 25**

కాంగ్రెస్ పార్టీ క్యాంపు కార్యాలయంలో టీపీసీసీ అధ్యక్షుని జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు కలిసి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. పార్టీ బలోపేతానికి టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ చేస్తున్న కృషిని కొనియాడుతూ నాయకులు మాట్లాడారు. ప్రజా సమస్యల పరిష్కారంలో కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ ముందుంటుందని తెలిపారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆత్మ కమిటీ చైర్మన్ పూజల గోపికృష్ణ టీపీసీసీ అధ్యక్షునికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. పార్టీ అభివృద్ధికి నాయకత్వం కీలకమని, కాంగ్రెస్ పార్టీ మరింత బలోపేతం కావాలని ఆకాంక్షించారు. అలాగే కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కలీముద్దీన్ అహ్మద్, దాస అంజన్న, మార్క సతీష్, డీసీసీ మహిళ అధ్యక్షులు ముద్దం లక్ష్మి, అర్షద్, మున్నా, సర్పంచ్ బాలయ్య, ఏఎంసీ వైస్ చైర్మన్ బుస్స రాజశేఖర్, ఆత్మ డైరెక్టర్ చోట అజమాత్, రజని, సనా తదితరులు పాల్గొని టీపీసీసీ అధ్యక్షునికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# నేడు ఎమ్మెల్యే జిఎంఆర్ పర్యటన

**సిద్దిపేట టైమ్స్ దేవరకద్ర**

మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గంలోని ఆయా మండలాలలో సోమవారం దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి (జిఎంఆర్) పర్యటించనున్నారు. ఈ సందర్భంగా ముందుగా ఉదయం 9:30 గంటలకు మూసాపేట్ మండల కేంద్రంలో మహిళా స్వయం సహాయ సహాయక సంఘాలకు ఇందిరా మహిళా శక్తి పథకం కింద మంజూరైన ఆర్టీసీ బస్సును ఎమ్మెల్యే జిఎంఆర్ మహిళా సంఘాలకు అందజేస్తారు. 10:30 గంటలకు కొత్తకోట మున్సిపాలిటీ కేంద్రంలో బస్టాండ్ వద్ద మహిళా సహాయక సంఘాలకు ఇందిరా మహిళా శక్తి పథకం కింద ఆర్టీసీ బస్సును మహిళా సంఘాలకు ఇక్కడ కూడా ఎమ్మెల్యే అందజేస్తారు. 11:30 గంటలకు కొత్తకోట మండలం విలియం కొండలో జేవియర్ ఫంక్షన్ హాల్ లో కొత్తకోట మండలానికి చెందిన లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, ముఖ్యమంత్రి సహాయని చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి పాల్గొంటున్నట్లు కాంగ్రెస్ పార్టీ నాయకులు తెలిపారు. కావున ఈ కార్యక్రమానికి మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్లు,కౌన్సిలర్లు, సర్పంచులు, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, ప్రజా ప్రతినిధులు కార్యకర్తలు తదితరులు అధిక సంఖ్యలో హాజరు కావాలని వారు కోరారు.




# పని చేయించుకుంటున్నారు కానీ వేతనాలు ఇవ్వడం లేదు..

**- తెలంగాణ రెవెన్యూ లైసెన్స్ సర్వేయర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు ప్రశాంత్ కుమార్**

**సిద్దిపేట టైమ్స్, సిద్దిపేట, మే 25**

రాష్ట్ర ప్రభుత్వం తమకు లైసెన్స్ కేటాయించి తమతో పని చేయించుకుంటున్నారు కానీ వేతనాలు మాత్రం ఇవ్వడం లేదని తెలంగాణ రెవెన్యూ లైసెన్స్ సర్వేయర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు ప్రశాంత్ కుమార్ ఆవేదన వ్యక్తం చేశారు. సిద్దిపేట జిల్లా కేంద్రంలోని ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడారు. లైసెన్స్ సర్వేయర్లకు కనీస పని, గౌరవ వేతనం ప్రకటించాలని డిమాండ్ చేశారు. తాము కష్టపడిన పనికే తాము వేతనం అడుగుతున్నామని..... తమది గొంతెమ్మ కోరిక కాదని.... గౌరవప్రదమైన హక్కు అని పేర్కొన్నారు. తమ హక్కుల సాధన కోసం ఈ నెల 26 చలో హైదరాబాద్ కార్యక్రమం నిర్వహించ తలపెట్టామని తెలిపారు. హైదరాబాద్ ఇందిరా పార్క్ ధర్నా చౌక్ వద్ద నిర్వహించే లైసెన్స్ సర్వేయర్స్ అసోసియేషన్ ఆత్మగౌరవ సభలో ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ మీడియా సమావేశంలో అసోసియేషన్ నాయకులు తిరుపతి, బాలకృష్ణ, రామానుజన్, బిక్షపతి, శ్రీనివాస్ పలువురు పాల్గొన్నారు.

# ప్రజాసేవ కోసం సండే కాదు... మండే కాదు...

# ప్రతి రోజును ప్రజలకే అంకితం చేస్తున్న ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్ రావు

**- ఎం ఎస్ ఎస్ ఓ ఆధ్వర్యంలో మెదక్ నియోజకవర్గంలో కోట్ల రూపాయల అభివృద్ధి మరియు సంక్షేమ కార్యక్రమాలు**

**- ప్రజల నమ్మకానికి ప్రతీకగా డా. మైనంపల్లి రోహిత్ రావు**

**- ప్రతి రోజు ప్రజల కోసమే... ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్ రావు నాయకత్వంలో ఎంఎస్సో సేవలకు ప్రజల ప్రశంసలు**

**సిద్దిపేట్ టైమ్స్ మెదక్ ప్రతినిధి మే 24**



మెదక్ నియోజకవర్గంలో ప్రజా సేవ, సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలకు ప్రతీకగా ఎం ఎస్ ఎస్ ఓ (మైనంపల్లి సోషల్ సర్వీస్ ఆర్గనైజేషన్) నిలుస్తోంది. మెదక్ ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్ రావు నాయకత్వంలో గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాల్లో కోట్ల రూపాయల వ్యయంతో పలు సేవా, సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు వేగవంతంగా కొనసాగుతున్నాయి. ప్రజల కోసం పనిచేయడంలో ఆయన సండే, మండే అనే తేడా చూడకుండా ప్రతి రోజును ప్రజాసేవకే అంకితం చేస్తున్నారని స్థానికులు అభిప్రాయపడుతున్నారు. అందుకే నేడు మెదక్ నియోజకవర్గ ప్రజల్లో డా. మైనంపల్లి రోహిత్ రావుపై విశేషమైన విశ్వాసం ఏర్పడిందని రాజకీయ, సామాజిక వర్గాలు పేర్కొంటున్నాయి.ఈ క్రమంలో రామాయంపేట మండలంలోని దంతేపల్లి గ్రామ ప్రజల తాగునీటి సమస్యను పరిష్కరించేందుకు ఎంఎస్సో స్వంత నిధులతో కొత్త బోర్‌వెల్‌తో పాటు ఆధునిక పంప్ మోటార్ సెట్‌ను అందజేసింది. గ్రామంలో ఎన్నో ఏళ్లుగా కొనసాగుతున్న తాగునీటి సమస్యపై స్పందించిన ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్ రావు వెంటనే చర్యలు తీసుకుని ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు స్థానికులు తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా గ్రామంలోని వందలాది కుటుంబాలకు ప్రయోజనం కలగనుందని ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.గ్రామస్తులు మాట్లాడుతూ వేసవి కాలంలో తాగునీటి కోసం మహిళలు, వృద్ధులు, చిన్నారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. తాగునీటి కోసం దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన పరిస్థితులు ఉండేవని, నీటి సమస్య కారణంగా రోజువారీ జీవనం తీవ్రంగా దెబ్బతిన్నదని పేర్కొన్నారు. పలు మార్లు అధికారులకు వినతిపత్రాలు ఇచ్చినా సమస్య పరిష్కారం కాలేదని, అయితే సమస్య ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్ రావు దృష్టికి వెళ్లగానే వెంటనే స్పందించి ఎంఎస్ఎస్ ఓ ద్వారా బోర్‌వెల్ మరియు పంప్ మోటార్ సెట్ ఏర్పాటు చేయించారని గ్రామ ప్రజలు తెలిపారు.స్థానిక ప్రజలు మాట్లాడుతూ డా. మైనంపల్లి రోహిత్ రావు కేవలం ఎన్నికల సమయంలో మాత్రమే కనిపించే నాయకుడు కాదని, ప్రజల సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందించే ప్రజానాయకుడని కొనియాడారు. ప్రజల కష్టాలను దగ్గరుండి తెలుసుకుని వెంటనే పరిష్కారం చూపించే నాయకత్వం ఆయనదేనని పేర్కొన్నారు. ఎమ్మెల్యేగా ప్రభుత్వ పథకాల అమలులో సేవలందిస్తూనే, మరోవైపు ఎం ఎస్ ఎస్ ఓ ద్వారా ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తూ అభివృద్ధి కార్యక్రమాలను కొనసాగిస్తున్నారని తెలిపారు. ఎం ఎస్ ఎస్ ఓ ఆధ్వర్యంలో ఇప్పటికే మెదక్ నియోజకవర్గంలోని పలు గ్రామాల్లో కోట్ల రూపాయల వ్యయంతో అభివృద్ధి పనులు చేపట్టబడినట్లు ప్రజలు పేర్కొన్నారు. విద్యార్థులకు విద్యా సహాయం, పేద కుటుంబాలకు ఆర్థిక సాయం, వైద్య శిబిరాలు, తాగునీటి సదుపాయాలు, రహదారుల నిర్మాణం, వీధి దీపాల ఏర్పాటు, యువతకు ఉపాధి ప్రోత్సాహం, మహిళల సంక్షేమ కార్యక్రమాలు, సామాజిక సేవా కార్యక్రమాలు, అత్యవసర సహాయక కార్యక్రమాలు వంటి అనేక రంగాల్లో సేవలు అందుతున్నాయని తెలిపారు. అదేవిధంగా ఎం ఎస్ ఎస్ ఓ ద్వారా అనారోగ్యంతో బాధపడుతున్న పేద కుటుంబాలకు వైద్య సహాయం అందించడం, విద్యార్థులకు పుస్తకాలు మరియు స్టడీ మెటీరియల్ పంపిణీ చేయడం, గ్రామీణ ప్రాంతాల్లో వైద్య శిబిరాలు నిర్వహించడం, నిరుపేదలకు రేషన్ పంపిణీ, యువతకు నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం వంటి అనేక కార్యక్రమాలు విజయవంతంగా కొనసాగుతున్నాయని ప్రజలు తెలిపారు.రాజకీయ విశ్లేషకులు మాట్లాడుతూ డా. మైనంపల్లి రోహిత్ రావు ఒకవైపు ఎమ్మెల్యేగా ప్రభుత్వ సంక్షేమ పథకాలను సమర్థవంతంగా అమలు చేస్తూనే, మరోవైపు ఎం ఎస్ ఎస్ ఓ ద్వారా సామాజిక సేవలను విస్తృత స్థాయిలో కొనసాగిస్తున్నారని పేర్కొన్నారు. ప్రజలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకునే నాయకుడిగా ఆయన గుర్తింపు పొందుతున్నారని తెలిపారు.స్థానిక ప్రజలు మాట్లాడుతూ డా. మైనంపల్లి రోహిత్ రావు నాయకత్వంలో ఎంఎస్సో ప్రజా సేవలో ఒక కొత్త ప్రమాణాన్ని సృష్టించిందని అభిప్రాయపడ్డారు. ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా సేవలు అందిస్తున్న ఈ సంస్థపై రోజురోజుకూ ప్రజల విశ్వాసం పెరుగుతోందని పేర్కొన్నారు.భవిష్యత్తులో కూడా మెదక్ నియోజకవర్గ అభివృద్ధి కోసం మరిన్ని పెద్ద ఎత్తున సంక్షేమ మరియు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు సమాచారం. డా. మైనంపల్లి రోహిత్ రావు నాయకత్వంలో మెదక్ నియోజకవర్గం అభివృద్ధి, సంక్షేమం, ప్రజాసేవల రంగాల్లో మరింత ముందుకు సాగుతుందని ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.





# తెలంగాణ ఉద్యమ కారుల ఎంపిక పారదర్శకంగా జరగాలి

**- ఉద్యమ కారులందరికీ న్యాయం జరగాలి**

**- ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ప్రభుత్వ పాలన జరగాలి..**

**- జిల్లా తెలంగాణ ఉద్యమ కారుల జాబితాను రాష్ట్ర ప్రభుత్వ కమిటీకి ఇవ్వాలని నిర్ణయం..**


**- జూన్ నెలలో సిద్దిపేట జిల్లా తెలంగాణ ఉద్యమ కారులతో మహాసభ నిర్వహించాలని నిర్ణయం..**

**సిద్దిపేట టైమ్స్, సిద్దిపేట, మే, 24**

సిద్దిపేట జిల్లా లో, ఉమ్మడి మెదక్ జిల్లా వ్యాప్తంగా తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమం లో పాల్గొని త్యాగలు చేసిన ఉద్యమకారులను, అమరుల కుటుంబాలను, ఉద్యమంలో భాగస్వాములైన SC, ST, BC, OBC, మైనారిటీ, OC కులాలకు చెందిన ఉద్యమకారులను,విజర్నలిస్టులను, సాంస్కృతిక ఉద్యమంలో భాగస్వాములు అయిన కవులను, రచయితలను, కళాకారులను, మేధావులను,ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాల వారిని,విద్యార్థులను, ప్రజాసంఘాలవారిని, వివిధ రాజకీయ పార్టీల ద్వారా ఉద్యమం లో భాగస్వాములైన తెలంగాణ ఉద్యమ కారులను పారదర్శకంగా గుర్తించి వారికి తగిన న్యాయం చేయాలని సిద్దిపేట జిల్లా తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమకారుల సంఘం తీర్మానించింది. ఆదివారం సిద్దిపేట ప్రెస్ క్లబ్ లో సంఘం ఆధ్వర్యంలో సన్నాహక సమావేశం జరిగింది.TJAC చైర్మన్ G. పాపయ్య అధ్యక్ష్యతన జరిగిన ఈ సమావేశం లో TPTF రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు G. తిరుపతి రెడ్డి, TTF అధ్యక్షులు G. సత్తయ్య, TUWJ (IJU) జిల్లా అధ్యక్షులు కె.రంగాచార్య,DBF రాష్ట్ర నాయకులు పి. శంకర్, గొల్ల, కుర్మ, యాదవ సంఘం రాష్ట్ర నాయకుడు పోచబోయిన శ్రీహరి యాదవ్, ఉద్యమకారుల సంఘం ప్రతినిధులు ఖమ్మంపల్లి యాదగిరి, కర్రోళ్ల బాబు,, DTF నాయకులు సత్తయ్య, jac నాయకుడు పెద్ది రాజు, తాటికొండ రమేష్, మహేష్ రెడ్డి, నూనె కుమార్ యాదవ్, మధు, ఎల్లయ్య సార్, తోపాటు వివిధ సంఘాల ప్రతినిధులు, కవులు, కళాకారులు, రచయితలు పాల్గొన్నారు.. రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ ఉద్యమ కారులకు ప్రభుత్వ పరంగా కొన్ని సంక్షేమ పథకాలను అమలు చేయడం కోసం ప్రతిపాదించిన నియమనిబంధనల వల్ల ఉద్యమకారులకు అందరికీ న్యాయం జరిగే అవకాశం లేకుండా పోతున్నదని అన్నారు అమరుల కుటుంబాలకు, ఉద్యమం లో అంగవైకల్యం పొందినవారికి, కేసులైన వారికి న్యాయం చేసే విషయం లో అభ్యంతరాలు లేకపోయినప్పటికీ అవిమాత్రమే ప్రధానం కాకూడదని అన్నారు. ఉద్యమం లో అనేక మంది, అనేక రకాలుగా ఉద్యమంలో భాగస్వాములు అయ్యారని అన్నారు.. సిద్దిపేట కేంద్రం గా తెలంగాణ ఉద్యమం ప్రారంభమైన ఉద్యమానికి, KCR, హరీష్‌రావు, దివంగత MLAసోలిపేటరామలింగారెడ్డిలు నాయకత్వం వహించారని ఉద్యమ కాలం లో అనేక కేసులు వారిపై నమోదయ్యాయని పోలీసులు వారిపైన ఎక్కువ కేసులు నమోదు చేశారని అన్నారు.. ఉద్యమం లో పాల్గొన్న అనేక మంది పై అనేక కారణాల వల్ల వారిపై కేసులు నమోదు కాలేదని అంతమాత్రన వారు ఉద్యమకారులు కాకుండా పోరని అన్నారు. ప్రతి ఉద్యమ పిలుపులో అనేక మంది తమ విలువైన సమయాన్ని, కుటుంబాలను వదిలిపెట్టి తెలంగాణ రాష్ట్రం కోసం ఉద్యమించారని తెలిపారు.. ఎవరికి వారుగా JAC లు కట్టి ఉద్యమించారని తెలిపారు. వారందరకీ తెలంగాణ రాష్ట్ర వచ్చిన తరువాత ఆశించిన స్థాయిలో తగిన గుర్తింపు లభించలేదని అన్నారు.తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక అనేక మంది తెరమరుగై ఉద్యమానికి సంబంధం లేని వ్యక్తుల ప్రాధాన్యత పెరగడం శోచనీయమని అన్నారు. ఇంకా అనేక మందికి గుర్తింపు లభించాల్సిన అవసరం ఉందని అన్నారు.. ఉద్యమం లో భాగస్వాము లైన వ్యక్తులు, సంస్థలు, ఉద్యమానికి నాయకత్వం వహించిన సంఘాల బాధ్యులు, కవులు, రచయితలు, విద్యార్థులు తమ తమ అనుభవాలు, జ్ఞపకాలు అక్షరబద్ధం చేసి ఒక చరిత్రగా పుస్తకరూపం లో తీసుకురావాలని అభిప్రాయ పడ్డారు. సిద్దిపేట జిల్లా ఉద్యమకారుల, ఉమ్మడి మెదక్ జిల్లా ఉద్యమకారుల జాబితాను తయారు చేసి రాష్ట్ర ప్రభుత్వానికి అందజేయాలని సమావేశం తీర్మానించింది. వచ్చే జూన్ నెలలో జిల్లా స్థాయి ఉద్యమకారుల మహాసభను పెద్దఎత్తున నిర్వహించాలని సమావేశం తీర్మానించింది. తెలంగాణ లోని సబ్బండ వర్గాల ప్రజల ఆకాంక్షల మేరకు, త్యాగల ఫలితంగా ఏర్పడ్డ తెలంగాణ రాష్ట్రం లో తెలంగాణ ప్రజల ఆకాకంక్షలు, నిరుద్యోగ, రైతాంగ, మహిళల, శ్రామికుల, కార్మికుల ఆకాంక్షలు సంపూర్ణంగా నెరవేరే దిశగా ప్రభుత్వాల పాలన కొనసాగే విధంగా ప్రభుత్వాల పై ఒత్తిడి తీవాల్సిన అవసరం ఉందని సమావేశం లో ప్రతినిధులు అభిప్రాయ పడ్డారు.










# ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలి..

**- రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి**

**సిద్దిపేట టైమ్స్, సిద్దిపేట, మే 25**

రైతు సంక్షేమంలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వం చేపట్టిన ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి అన్నారు. ఆదివారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, పౌర సరఫరాల శాఖ కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర, ఖమ్మం జిల్లా నుండి రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, వివిధ ప్రాంతాల నుండి రాష్ట్ర మంత్రులు జూపల్లి కృష్ణారావు, అడ్లూరి లక్ష్మణ్, పొన్నం ప్రభాకర్, తుమ్మల నాగేశ్వరరావు, ఇతర అధికారులతో కలిసి ఇతర మంత్రులు, అన్ని జిల్లాల కలెక్టర్లు, అధికారులు, పార్లమెంట్ సభ్యులు, శాసనమండలి సభ్యులు, శాసన సభ్యులతో వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా 141 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం సాగు జరిగిందని, ఇందులో 75 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం కొనుగోలు లక్ష్యంగా కనీస మద్దతు ధర చెల్లించి కొనుగోలు చేయడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా 8 వేల 575 వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి ఇప్పటి వరకు 51 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసి, 8 వేల 749 కోట్ల రూపాయల కనీసం మద్దతు ధరను విడుదల చేయడం జరిగిందని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా 21 కోట్ల గోనె సంచులను క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉంచడం జరిగిందని, కొనుగోలు కేంద్రాలలో వేచి ఉన్న 8 లక్షల 50 వేల మెట్రిక్ టన్నుల వరి ధాన్యాన్ని యుద్ధ ప్రాతిపదికన కొనుగోలు చేపట్టాలని తెలిపారు. ఈ నెల చివరికల్లా కొనుగోలు ప్రక్రియను పూర్తి చేయాలని, సరిహద్దు జిల్లాలలో చెక్ పోస్టులను ఏర్పాటు చేసి బయట రాష్ట్రాల నుంచి వరి ధాన్యము, జొన్నలు, మొక్కజొన్నలు రాకుండా పకడ్బందీ చర్యలు చేపట్టాలని తెలిపారు. తాలు, తరుగు విషయంలో రైస్ మిల్లర్లు, దళారులు రైతులను మోసం చేస్తే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, కొనుగోలు చేసిన ధాన్యం వివరాలు త్వరగా టాబ్ లో నమోదు చేసి రైతులకు నగదు చెల్లింపు త్వరితగతిన పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని, రైతులకు ఎలాంటి నష్టం రాకుండా చర్యలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. వరి ధాన్యం కొనుగోలు విషయంలో తప్పుడు వార్తలను ఖండించాలని, ప్రతికూల వార్తలపై అధికారులు వెంటనే స్పందించాలని, రికార్డు స్థాయిలో కొనుగోలు చేసిన విషయాలను ప్రచారం చేయాలని తెలిపారు.

రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియ త్వరితగతిన పూర్తి చేయాలని, సరిపడా హమాలీల సంఖ్యను పెంపొందించుకోవాలని తెలిపారు. గతంలో రైతులు వరి ధాన్యం కొనుగోలు నగదు చెల్లింపు విషయంలో నెలల తరబడి వేచి ఉండవలసి వచ్చేదని, ఇప్పుడు వెంటనే చెల్లింపులు చేయడం జరుగుతుందని తెలిపారు. పట్టణాల అభివృద్ధిలో భాగంగా వాయు కాలుష్య నివారణకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ఇందులో భాగంగా వ్యవసాయ వ్యర్థాల కాల్చివేసే రైతులకు వాయు కాలుష్య నివారణపై అవగాహన కల్పించాలని తెలిపారు.అనంతరం రాష్ట్ర మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ (సీతక్క), రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, మహిళా శిశు సంక్షేమ శాఖ కార్యదర్శి అనితా రామచంద్రన్, పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ ప్రధాన కార్యదర్శి దాన కిషోర్ లతో కలిసి 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా మే 25 నుంచి 30వ తేదీ వరకు నిర్వహించనున్న మహిళా సంక్షేమ వారంపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఇందులో భాగంగా గ్రామ, మండల స్థాయిలో ఇందిరా మహిళా శక్తి భవనాలు, అంగన్వాడీ కేంద్రాల శంకుస్థాపన, మహిళల భద్రత, పోష్ చట్టంపై అవగాహన కల్పించడం, సోలార్ పవర్ ప్లాంట్ల స్థాపన, మహిళ మండల సమాఖ్య ప్రత్యేక సాధారణ కార్యవర్గ సమావేశాల నిర్వహణ, ఉల్లాస్ కార్యక్రమం, అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమాల నిర్వహణ తదితర అంశాలపై కార్యక్రమాలు నిర్వహించవలసి ఉంటుందని తెలిపారు. జిల్లా కలెక్టర్ కే . హైమావతి మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల ప్రకారం జిల్లాలో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి నిబంధనల ప్రకారం ధాన్యం కొనుగోలు చేయడం జరుగుతుందని, అకాల వర్షాల కారణంగా ధాన్యం దెబ్బ తినకుండా జిల్లాలో గుర్తించిన గోదాములు, కేటాయించిన ప్రకారం రైస్ మిల్లులకు ధాన్యం తరలించడం జరుగుతుందని తెలిపారు. జిల్లా స్థాయి అధికారుల సమన్వయంతో ప్రతిరోజు వరి ధాన్యం ప్రక్రియ పురోగతిపై పర్యవేక్షించడం జరుగుతుందని, వేగవంతానికి చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. కొనుగోలు కేంద్రాలలో రైతులకు సౌకర్యాలు కల్పించడంతో పాటు సీఎంఆర్ ప్రక్రియ పర్యవేక్షించడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా కార్యక్రమాలను అధికారుల సమన్వయంతో సమర్థవంతంగా నిర్వహిస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ లక్ష్మి కిరణ్, జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి తనూజ,జిల్లా మేనేజర్ గోపికృష్ణ, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి జయదేవ్ ఆర్యా, జిల్లా మార్కెటింగ్ అధికారి నాగరాజు, జిల్లా సంక్షేమ అధికారి శారద, జిల్లా సహకార అధికారి, తదితరులు పాల్గొన్నారు

# బీఎస్పీ పార్టీ మెదక్ పార్లమెంటులో బలోపేతం కృషి చేయాలి



**- బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి &చీఫ్ జోన్ ఇంచార్జ్ బోడపట్ల ఈశ్వర్**

**సిద్దిపేట టైమ్స్, మెదక్, మే 24**

బహుజన సమాజ్ పార్టీ మెదక్ పార్లమెంటు స్థాయి సమీక్ష సమావేశం ఆదివారం మెదక్ లోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి & జోన్ 3 చీఫ్ జోన్ ఇంచార్జ్ బోడపట్ల ఈశ్వర్ హాజరై మాట్లాడుతూ మెదక్ పార్లమెంట్ పరిధిలోని కమిటీలను నిర్మాణాన్ని వేగవంతం చేయాలని సెక్టార్ కమిటీ లు బూత్ కమిటీ నిర్మాణం వేగవంతం చేయాలని మరియు పార్టీ బలోపేతం చేయాలని ఈ సందర్భంగా వారు తెలియజేశారు. ఈ దేశంలో బహుజనుల కోసం ఉన్నటువంటి ఏకైక పార్టీ కేవలం బహుజన్ సమాజ్ పార్టీ మాత్రమే ఈ సందర్భంగా వారు తెలిపారు. కాంగ్రెస్ బిజెపి బీసీ వ్యతిరేక పార్టీలను ప్రజలను మోసం చేస్తూ అధికారం వారి చేతిలో ఉంచుకుంటూ ఎస్సీ ఎస్టీ బీసీలను కేవలం ఓటు బ్యాంకులో వాడుకుంటూ వారిని తీవ్ర ఇబ్బందులు గురిచేస్తున్నటువంటి పార్టీలు అని వారు ఈ సందర్భంగా విమర్శించారు. తెలంగాణలో బహుజనుల కోసం పోరాడే ఏకైక పార్టీ కేవలం బహుజన సమాజ్ పార్టీ మాత్రమే అని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు తెలంగాణలో బహుజన రాజ్యం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి జోన్ ఇంచార్జ్ లింగంపల్లి యాదగిరి, జోన్ ఇంచార్జ్ రవీందర్ నాయక్ , మెదక్ పార్లమెంట్ ఇంచార్జ్ డప్పు ప్రేమ్ కుమార్, మెదక్ జిల్లా అధ్యక్షులు స్వామి దాస్, సిద్దిపేట జిల్లా అధ్యక్షులు పుల్లూరు ఉమేష్, మెదక్ ఉపాధ్యక్షులు ఎర్ర శంకర్, మెదక్ జిల్లా ఈసీ నెంబర్ సందీప్ గౌడ్, మెదక్ జిల్లా కోశాధికారి ఆనంద్ ఆశిష్, సిద్దిపేట అసెంబ్లీ ఇన్చార్జి పంగ బాబు కొమ్ము భాస్కర్ నాయకులు స్థానిక బీఎస్పీ పాల్గొన్నారు.

# విజయ్ కుమార్ ను ఘనంగా సన్మానించిన జిల్లా కాంగ్రెస్ పార్టీ నేతలు

**- TPCC SC డిపార్ట్మెంట్ స్టేట్ వైస్ చైర్మన్ ఐన తర్వాత మొదటిసారి సిద్దిపేట జిల్లాకు వచ్చిన విజయ్ కుమార్.**

**సిద్దిపేట టైమ్స్, సిద్దిపేట, మే 25**





కాంగ్రెస్ పార్టీ ఎస్సీ డిపార్ట్మెంట్ వైస్ చైర్మన్గా పదవి బాధ్యతలు తీసుకున్న అనంతరం మొదటిసారి సిద్దిపేట జిల్లా కేంద్రానికి వచ్చిన కొమ్ము విజయకుమార్ గారిని కాంగ్రెస్ పార్టీ సిద్దిపేట జిల్లా నాయకులు పెద్ద ఎత్తున బాణాసంచాలు కాల్చి స్వాగతం పలికారు. అనంతరం విజయ్ కుమార్ భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి విగ్రహానికి పూలమాలవేసి మీడియాతో మాట్లాడుతూ ఓపికతో ఉంటే కాంగ్రెస్ పార్టీలో పదవులు వాటి అంతట అవే వస్తాయని గుర్తు చేసారు. కాంగ్రెస్ పార్టీ ఎస్సీ డిపార్ట్మెంట్ చైర్మన్ మానకొండూరు శాసనసభ సభ్యులు శ్రీ కవ్వంపల్లి సత్యనారాయణ గారి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీని మరింత ముందుకు తీసుకెళ్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో చిన్నకోడూరు మార్కెట్ కమిటీ చైర్మన్ మీసం మహేందర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దాస అంజయ్య,టిపిసిసి కార్యదర్శి మార్క సతీష్, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు ముద్దం లక్ష్మి,,కాంగ్రెస్ పార్టీ ఎస్సీ డిపార్ట్మెంట్ మాజీ జిల్లా వైస్ చైర్మన్లు పుట్ల ఏసు, కొత్తూరు నరహరి, జిల్లా కన్వీనర్లు ముత్యాల యాదగిరి, పుట్ల ప్రసాద్,INTUC జిల్లా అధ్యక్షులు వడ్లకొండ రవీందర్ గౌడ్, బూరుగుపల్లి సర్పంచ్ సడిమెల బాలయ్య, కవిత,టౌన్ అధ్యక్షులు బయ్యారం యాదగిరి, NSUI జిల్లా కార్యదర్శి భాను చందు, సీనియర్ నాయకులు బండమీది తిరుపతి, కాంగ్రెస్ పార్టీ నాయకులు కొమ్ము యాదగిరి,అత్మ కమిటీ డైరెక్టర్ బందేల కనకయ్య,తదితరులు పాల్గొన్నారు.

# కార్మికుల జీతాల పెంపు చారిత్రాత్మకం : ఏఎంసి వైస్ చైర్మన్ సాదుల పవన్ కుమార్



**సిద్దిపేట టైమ్స్, సిద్దిపేట, మే 25**

నంగునూరు మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమం రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకుంది. రాష్ట్రంలోని కార్మికులకు కనీస వేతనాన్ని రూ.20 వేలుగా నిర్ణయించిన నేపథ్యంలో సీఎం రేవంత్ రెడ్డి, కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి, కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పూజల హరికృష్ణ చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఎంసి వైస్ చైర్మన్ సాదుల పవన్ కుమార్, ఎండి ఇమ్రాన్, సీనియర్ నాయకుడు చెర్రీ సురేందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం కార్మికులకు ఎంతో మేలు చేస్తుందని అన్నారు. “కార్మికుడు బాగుంటేనే రాష్ట్రం బాగుంటుంది. వారి చెమటకు విలువ ఇవ్వడం ప్రభుత్వ బాధ్యత” అని పేర్కొన్నారు. ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న సమస్యలను పరిష్కరించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు.కార్మికుల జీతాల పెంపు కేవలం హామీ మాత్రమే కాదని, అది ప్రభుత్వ కమిట్ మెంట్ అని వారు స్పష్టం చేశారు. పేద, మధ్యతరగతి ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, ఈ నిర్ణయం ద్వారా ప్రజా ప్రభుత్వంగా మరోసారి నిరూపించిందని పేర్కొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 1 కోటి 11 లక్షల మంది కార్మికులకు ఈ నిర్ణయం ప్రత్యక్ష ప్రయోజనం చేకూరుస్తుందని వివరించారు. ఈ కార్యక్రమంలో రాజగోపాలపేట సర్పంచ్ చేర్యాల వాణి కృష్ణ, ఏఎంసి డైరెక్టర్ కుమ్మరోళ్ల ఐలయ్య, పిడిశెట్టి ప్రభాకర్, శ్యామ్ రెడ్డి, వల్లద్రి రవీందర్ రెడ్డి. అజయ్, సదానందం, రాజ్ కిరణ్, మహేష్, వెంకటేష్, భాను తదితరులు పాల్గొన్నారు.

# పెద్దమ్మ ప్రథమ వార్షికోత్సవానికి ఆహ్వానం



**- మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మ దేవేందర్ రెడ్డికి శుభపత్రిక అందజేత.**

**సిద్దిపేట్ టైమ్స్ మెదక్ ప్రతినిధి మే 24**

మెదక్ జిల్లా శంకరంపేట ఆర్ మండలంలోని టీ మాందాపూర్ గ్రామంలో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 29, 30 తేదీలలో నిర్వహించనున్న శ్రీశ్రీశ్రీ పెద్దమ్మ ప్రథమ వార్షికోత్సవ మహోత్సవాలకు మాజీ డిప్యూటీ స్పీకర్ యం. పద్మ దేవేందర్ రెడ్డి దంపతులను ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఆదివారం వారి నివాసం హైదరాబాద్ లో మర్యాదపూర్వకంగా కలిసి వార్షికోత్సవ ఆహ్వాన శుభపత్రికను అందజేసి మహోత్సవానికి హాజరుకావాలని కోరారు.ఈ కార్యక్రమంలో శంకరంపేట ఆర్ మండల బీఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి బండారు స్వామి, సొసైటీ వైస్ చైర్మన్ యాదగిరి,టీ మాందాపూర్ సర్పంచ్ రాణి గణేష్, మాజీ ఉపసర్పంచ్ మహేందర్, వార్డు సభ్యుడు దినేష్, రజిత, లాలు ముదిరాజ్ అధ్యక్షుడు కృష్ణ, సభ్యులు మల్లేష్, కరుణాకర్, అశోక్, కృష్ణ, చంద్రయ్య, హరి తదితరులు పాల్గొన్నారు.



# సైక్లింగ్ ద్వారా బహుళ ప్రయోజనాలు

**సిద్దిపేట టైమ్స్, సిద్దిపేట, మే 25**

సైక్లింగ్ నిత్యం సాధన చేయడం ద్వారా ఆనేకరకాల ప్రయోజనాలు ఉంటాయనిసిద్ధిపేట జిల్లా సైక్లింగ్ అసోసియేషన్ నూతన అధ్యక్ష కార్యదర్శులుగా ఎన్నికైన శ్రీనివాసులు, జంగపల్లి వెంకట నరసయ్యలు చెప్పారు ......సిద్దిపేట జిల్లా కేంద్రంలోని విశ్రాంత ఉద్యోగుల సంఘం లో ఆదివారం జరిగిన కార్యవర్గ ఎన్నికలలో అధ్యక్ష కార్యదర్శులుగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సైక్లింగ్ ను విస్తృత పరిచి మరింత మందికి విద్యా ఉపాధి అవకాశాలు కలిగేలా కృషి చేస్తామన్నారు. సైక్లింగ్ ద్వారా అనేకమంది లబ్ధి పొందారని, వారిని స్ఫూర్తిగా తీసుకొని వృద్ధిలోకి వచ్చే విధంగా కృషి చేస్తామన్నారు. సైక్లింగ్ నిత్యం సాధన చేయడం ద్వారా బహుళ ప్రయోజనాలు కలుగుతాయని అన్నారు.. ఎన్నికలకు పరిశీలకులుగా కన్నబోయిన నిశాంత్ యాదవ్, ఎన్నికల అధికారిగా బుల్లి సమ్మయ్యలు వ్యవహరించారు...

**సిద్దిపేట జిల్లా సైక్లింగ్ నూతన కార్యవర్గం..**

అధ్యక్షులుగా బండారు పల్లి శ్రీనివాసులు, కార్యదర్శులుగా జంగపల్లి వెంకట నరసయ్య, అసోసియేటెడ్ అధ్యక్షులుగా పాల చంద్రశేఖర్, పాతూరి సుజాత, కల్లేపల్లి శ్రీనివాస్, ఉపాధ్యాక్షలుగా డాక్టర్ బండారుపల్లి భరత్ సూర్య, కాస రవీందర్, శ్రీనివాస్ రెడ్డి డాక్టర్ అక్క శీను, సాయి ప్రసాద్, సంయుక్త కార్యదర్శిలుగా డాక్టర్ కిషన్, ఓం ప్రకాష్ రెడ్డి, రవి, పస్తం సంపత్, హేమలత ఆర్గనైజింగ్ కార్యదర్శి గా సంజీవ్, ఆర్థిక కార్యదర్శిగా చింతకింది శ్రీనివాస్, కార్యవర్గ సభ్యులుగా విజయ్ గణేష్, డేవిడ్ , ఉల్లి సమ్మయ్య, నీలి రాకేష్, కిషన్, శ్రీనివాస్ తిరుపతి, పద్మా రెడ్డి, రామకృష్ణ, రవలి,నీలి రాకేష్ ,కే.హాసిరెడ్డి లు ఎంపికైనట్లు పేర్కొన్నారు.

# ఈ నెల 27 వ తేదీ నుంచి పాలిసెట్ కౌన్సిలింగ్

**సిద్దిపేట టైమ్స్, నంగునూరు, మే 24:**

తెలంగాణ రాష్ట్రంలోని పాలిటెక్నిక్ లలో ఇంజనీరింగ్ డిప్లొమా కోర్సుల్లో ప్రవేశాలకు షెడ్యూల్ విడుదల అయింది. పాలిసెట్ ఫలితాలు శనివారం విడుదల అయ్యాయి. దీంతో ప్రవేశాల ప్రక్రియకు రంగం సిద్ధమైంది. పదోతరగతి పాసై పాలిసెట్ 2026 ఎంపీసీ స్ట్రీమ్ ఉత్తీర్ణులైన విద్యార్థులు ఈ కోర్సుల్లో చేరడానికి విద్యార్థులు చేయాల్సిన ప్రక్రియను ఈ షెడ్యూల్ లో ప్రకటించారు.



**మొదటి దశ కౌన్సిలింగ్**

ఈ నెల 27 వ తేదీ నుంచి 31 వ తేదీ వరకు ఆన్లైన్ లో విద్యార్థులు తమ వివరాలను నమోదు చేసుకుని, ఫీజు చెల్లించడం ద్వారా స్లాట్ బుకింగ్ చేసుకోవాలి. ఇందుకోసం అభ్యర్థులు తమ ప్రాథమిక సమాచారాన్ని నమోదు చేయాలి. ప్రాసెసింగ్ రుసుం చెల్లించాలి. ధ్రువ పత్రాల పరిశీలన కోసం తమకు సమీపంలోని సహాయ కేంద్రాన్ని (హెల్ప్ లైన్ సెంటర్) ఎంపిక చేసుకోవాలి. ధ్రువ పత్రాల పరిశీలన కోసం ఎంపిక చేసుకున్న సహాయ కేంద్రంలో తమకు అనుకూలమైన తేదీ, సమయం ఎంపిక చేసుకుని సబ్మిట్ చేయాలి. ధ్రువ పత్రాల పరిశీలన ఈ నెల 29 తేదీ నుంచి జూన్ 1 వ తేదీ వరకు జరుగుతుంది. అభ్యర్థులు తాము చేసుకున్న స్లాట్ బుకింగ్ ప్రకారం నిర్ణీత సమయానికి ధ్రువ పత్రాల పరిశీలన కోసం వెళ్లాలి. ధ్రువ పత్రాల పరిశీలన కోసం అభ్యర్థులు తమ వెంట పాలిసెట్ 2026 ర్యాంక్ కార్డు, పాలిసెట్ హాల్ టికెట్, ఎస్సెస్సీ మార్కుల జాబితా, ఎస్సెస్సీ హాల్ టికెట్, స్టడీ సర్టిఫికెట్లు, టీసీ, కుల ధ్రువపత్రం(ఆయా వర్గాలకు రిజర్వేషన్ కోసం), ఆదాయ ధ్రువ పత్రం(ఫీ రీయింబర్స్మెంట్ కోసం), ఈడబ్ల్యూఎస్ ధ్రువ పత్రం(ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ కోసం) ఒరిజినల్ ధ్రువ పత్రాలతో పాటు మూడు సెట్ల జిరాక్స్ లను వెంట పెట్టుకోవాలి. ఒక సెట్ జిరాక్స్ కాపీలను ధ్రువ పత్రాల పరిశీలన సమయంలో సమర్పించాలి. పాలిసెట్ 2026 పరీక్ష కోసం దరఖాస్తు చేసినపుడు ఇచ్చిన ఫోన్ నెంబర్ కలిగిన ఫోన్(ఓటీపీ కోసం) వెంట తెచ్చుకోవాలి. ధ్రువపత్రాల పరిశీలన తరువాత అభ్యర్థుల ఫోన్ కు లాగిన్ ఐడీ, పాస్వర్డ్ వస్తుంది.

లాగిన్ ఐడీ, పాస్వర్డ్ ఆధారంగా ఈ నెల 29 వ తేదీ నుంచి జూన్ 3వ తేదీ వరకు తమకు ఇష్టమైన పాలిటెక్నిక్ లలో నచ్చిన బ్రాంచిలో సీటు కోసం ప్రాధాన్యత క్రమంలో వెబ్ ఆప్షన్స్ ఎంపిక చేసుకోవాలి. ఒకటికి రెండుసార్లు వెబ్ ఆప్షన్లు పరిశీలించుకుని, అవసరమయితే మార్చుకుని సంతృప్తి చెందితే జూన్ 3 వ తేదీన వెబ్ ఆప్షన్లు ఫ్రీజ్ చేయాలి. ఫ్రీజ్ చేసిన తరువాత వెబ్ ఆప్షన్లు మార్చడం కుదరదు. దీనిని దృష్టిలో పెట్టుకుని ఒకటికి రెండు సార్లు వెబ్ ఆప్షన్లు పరిశీలించుకుని ఫ్రీజ్ చేయాలి. జూన్ 6వ తేదీన సీట్ల కేటాయింపు జరుగుతుంది. అభ్యర్థుల వెబ్ ఆప్షన్లు అనుసరించి, ర్యాంకు, రిజర్వేషన్ల ఆధారంగా సీట్ల కేటాయింపు జరుగుతుంది. కేటాయింపు విషయం అభ్యర్థుల ఫోన్ కు సమాచారం వస్తుంది. సమాచారం వచ్చిన తరువాత జూన్ 6వ తేదీ నుంచి 9వ తేదీ వరకు వెబ్ సైట్ నుంచి సీటు కేటాయింపు ఉత్తర్వు డౌన్లోడ్ చేసుకుని, రుసుమును ఆన్లైన్ లో చెల్లించాలి. రుసుము చెల్లించిన తరువాత ఆన్లైన్లో సెల్ఫ్ రిపోర్టింగ్ చేయాలి. జూన్ 8వ తేదీ నుంచి 9 వ తేదీ వరకు అభ్యర్థులకు కేటాయించిన పాలిటెక్నిక్ లకు వెళ్లి రిపోర్టు చేసి ఆయా ధ్రువ పత్రాలను సమర్పించాలి. మెరుగైన సీటు కోసం తుది దశ కౌన్సిలింగ్ కు హాజరు కావాలని అనుకునే అభ్యర్థులు ధ్రువ పత్రాలను తుది దశ కౌన్సిలింగ్ తరువాత పాలిటెక్నిక్ లో సమర్పించాలి. పాలిటెక్నిక్ లో చేరిన అభ్యర్థులకు జూన్ 9 వ తేదీ నుంచి తరగతులు ప్రారంభం అవుతాయి. జూన్ 9 వ తేదీ నుంచి 19 వ తేదీ వరకు ఓరియెంటేషన్ తరగతులు నిర్వహిస్తారు.

**చివరి దశ కౌన్సిలింగ్**

మొదటి దశలో పాల్గొనని విద్యార్థులు, సీటు రాని విద్యార్థులతో పాటు, మొదటి దశలో సీటు పొందిన వారు అంత కంటే మెరుగైన బ్రాంచితో పాటు, మెరుగైన కళాశాలలో సీటు కావాలనుకునే విద్యార్థుల కోసం తుది దశ కౌన్సిలింగ్ జూన్ 15 తేదీన ప్రారంభం అవుతుంది. ఇందు కోసం జూన్ 15వ తేదీన రిజిస్ట్రేషన్ చేసుకోవాలి. ధ్రువ పత్రాల పరిశీలన 16వ తేదీన జరుగుతుంది. మొదటి దశలో రిజిస్ట్రేషన్ చేసుకోని వారు, రిజిస్ట్రేషన్ చేసుకున్నా ధ్రువ పత్రాల పరిశీలనకు హాజరు కాని వారు మాత్రమే రిజిస్ట్రేషన్ చేసుకోవాలి. రెండవ దశలో రిజిస్ట్రేషన్ చేయించుకున్న విద్యార్థులందరూ జూన్ 16 వ తేదీన ధ్రువపత్రాల పరిశీలనకు హాజరై లాగిన్ ఐడీ, పాస్వర్డ్ పొందాలి. మొదటి దశ, రెండవ దశలో లాగిన్ ఐడీ పొందిన వారు జూన్ 16 వ తేదీ నుంచి 17 వ తేదీ వరకు వెబ్ ఆప్షన్లు నమోదు చేసుకుని ఫ్రీజ్ చేయాలి. జూన్ 20 వ తేదీన రెండవ దశ సీట్ల కేటాయింపు జరుగుతుంది. సీట్లు పొందిన వారు కేటాయింపు ఉత్తర్వు డౌన్లోడ్ చేసుకుని, రుసుమును ఆన్లైన్ లో చెల్లించి సెల్ఫ్ రిపోర్టింగ్ చేయాలి. తర్వాత పాలిటెక్నిక్ కు వెళ్ళి ధ్రువ పత్రాలను సమర్పించి తరగతులకు హాజరు కావాలి.

**పాలిసెట్ 2026 కౌన్సిలింగ్ కు హాజరయ్యే వారు ముఖ్యంగా గుర్తుంచుకోవాల్సినవి**

* **ఫీజు చెల్లించిన తర్వాత తప్పనిసరిగా స్లాట్ బుక్ చేయాలి**
* **ధ్రువ పత్రాల పరిశీలనకు తప్పనిసరిగా హాజరు కావాలి**
* **వెబ్ ఆప్షన్లు జాగ్రత్తగా ఇవ్వాలి**
* **సీటు వచ్చిన తర్వాత సెల్ఫ్ రిపోర్టింగ్, పాలిటెక్నిక్ లో రిపోర్టింగ్ రెండూ చేయాలి**
* **వీటిలో ఏదైనా చేయకపోతే సీటు రద్దు అయ్యే అవకాశం ఉంది**

**ఉచిత నమోదు.. స్లాట్ బుకింగ్**

**సిద్ధిపేట జిల్లా నంగునూరు మండలం రాజగోపాలపేటలోని సిద్ధిపేట ప్రభుత్వ పాలిటెక్నిక్ లో పాలిసెట్ కౌన్సిలింగ్ కు హాజరయ్యే అభ్యర్థులకు ఉచిత నమోదు, స్లాట్ బుకింగ్ సౌకర్యం కల్పించినట్లు పాలిటెక్నిక్ ప్రధానచార్యుడు అలుగోజు గోవర్ధన్ తెలిపారు. విద్యార్థులు పాలిటెక్నిక్ కు వచ్చి రిజిస్ట్రేషన్ రుసుము చెల్లిస్తే ఎలాంటి ఆన్లైన్ ఛార్జీలు లేకుండా స్లాట్ బుకింగ్ చేస్తామని చెప్పారు. అభ్యర్థులు ఈ సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు**

**రాజగోపాలపేట పాలిటెక్నిక్ లో పాలిసెట్ హెల్ప్ లైన్ సెంటర్**

పాలిసెట్ కౌన్సిలింగ్ కు హాజరయ్యే అభ్యర్థుల ధ్రువపత్రాల పరిశీలన కోసం రాజగోపాలపేట పాలిటెక్నిక్ లో హెల్ప్ లైన్ కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు పాలిటెక్నిక్ ప్రధానచార్యుడు అలుగోజు గోవర్ధన్ తెలిపారు. సిద్ధిపేట జిల్లాలో రాజగోపాలపేట పాలిటెక్నిక్ తో పాటు, చిన్నకోడూరు మండలంలోని ప్రభుత్వ మహిళా పాలిటెక్నిక్, హుస్నాబాద్ లోని ప్రభుత్వ పాలిటెక్నిక్, చేర్యాల లోని ప్రభుత్వ పాలిటెక్నిక్, గజ్వేల్ లోని ప్రభుత్వ ఆదర్శ పాలిటెక్నిక్ లలో హెల్ప్ లైన్ కేంద్రాలు ఏర్పాటు చేశారని తెలిపారు. పాలిసెట్ అభ్యర్థులు రాజగోపాలపేట పాలిటెక్నిక్ లో ఏర్పాటు చేసిన హెల్ప్ లైన్ కేంద్రంలో ధృవ పత్రాల పరిశీలన కోసం స్లాట్ బుక్ చేసుకోవాలని సూచించారు.





## రైతుల రాస్తారోకో... ఇబ్బందులు పడ్డ ప్రయాణికులు

**సిద్దిపేట టైమ్స్, నంగునూరు, మే 24:**

బియ్యపు మిల్లుల యజమానులు, అధికారులు కుమ్మక్కై రైతులకు నష్టం కలిగిస్తున్నారని ఆరోపిస్తూ సిద్ధిపేట జిల్లా నంగునూరు మండలం పాలమాకులలో సిద్ధిపేట హనుమకొండ జాతీయ రహదారిపై ఆదివారం రైతులు రాస్తారోకో చేశారు. ఒక క్వింటాలుకు మూడు కిలోల తరుగు తీస్తున్నారని ఈ సందర్భంగా రైతులు ఆరోపించారు. బియ్యపు మిల్లుల యజమానులతో మాట్లాడితే ఎలాంటి సమాధానం చెప్పడం లేదన్నారు. డిఎస్ఓ కు ఫిర్యాదు చేసినా ఎలాంటి చర్యలు తీసుకోలేదన్నారు. ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని రైతులు వాపోయారు. ప్రభుత్వ మొండి వైఖరికి నిరసనగా నిరసనగా రైతులు ఎండను లెక్క చేయకుండా జాతీయ రహదారిపై రాస్తారోకో చేశారు. దీంతో సిద్ధిపేట, హనుమకొండ వైపు వెళ్ళే వందల వాహనాలు నిలిచి పోయాయి. ఫలితంగా ప్రయాణీకులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. రైతులు రాస్తారోకో చేస్తున్న విషయం తెలుసుకున్న రాజగోపాలపేట ఎస్సై వివేక్ ఆధ్వర్యంలోనీ పోలీసులు పాలమాకుల చేరుకుని రైతులకు నచ్చజెప్పారు. డీఎస్ఓతో మాట్లాడి రైతుల సమస్య వివరించారు. వెంటనే బియ్యపు మిల్లుల యజమానులతో మాట్లాడి సమస్య పరిష్కరిస్తామని డీఎస్ఆర్ హామీ ఇచ్చారు. దీంతో రైతులు శాంతించి రాస్తారోకో విరమించారు. ఈసర్పంచ్ పోతరబోయిన ఓజాలు, బీఆర్ఎస్ నాయకులు వర్దోలు వేణు,చక్రవర్తి, దుంబాల శ్రీనివాస్ రాస్తారోకోలో పాల్గొని రైతులకు సంఘీభావం తెలిపారు. రైతుల సమస్యలు తీర్చాలని డిమాండ్ చేశారు. ఈ రాస్తారోకోలో రైతులు వేల్పుల అయిలయ్య, నాంపల్లి శీను, రేపాక రవీందర్ రెడ్డి, గుండెల్లి రాకేశ్, బయ్యారం అశోక్, వి చంద్రం, వై కనకయ్య, వి బాల మల్లు, సంపంగి యాదయ్య, ఏటి ఆంజనేయులు, నవీన్, ఎం నర్సింలు, జి.ఐలయ్య, జి నర్సయ్య, అంజయ్య, ఎస్ వెంకట్, పి.సాయిలు తదితరులు పాల్గొన్నారు.








## కార్మికుల జీతాల పెంపు చారిత్రాత్మకం : ఏఎంసీ వైస్ ఛైర్మన్ సాదుల పవన్ కుమార్

**సిద్దిపేట టైమ్స్, నంగునూరు, మే 24:**

కార్మికుల వేతనాలు పెంచడం చరిత్రాత్మకమని నంగునూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ సాదుల పవన్ కుమార్ అన్నారు. రాష్ట్రంలోని కార్మికులకు కనీస వేతనాన్ని రూ.20 వేలుగా నిర్ణయించిన నేపథ్యంలో నంగునూరు మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం సీఎం రేవంత్ రెడ్డి, కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి, కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పూజల హరికృష్ణ చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఎంసి వైస్ చైర్మన్ సాదుల పవన్ కుమార్, కాంగ్రెస్ పార్టీ మండల మాజీ అధ్యక్షుడు ఎండి ఇమ్రాన్, సీనియర్ నాయకుడు శేరి సురేందర్ రెడ్డిలు మాట్లాడుతూ ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం కార్మికులకు ఎంతో మేలు చేస్తుందని అన్నారు. "కార్మికుడు బాగుంటేనే రాష్ట్రం బాగుంటుంది. వారి చెమటకు విలువ ఇవ్వడం ప్రభుత్వ బాధ్యత" అని పేర్కొన్నారు. ఎన్నో ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న సమస్యలను పరిష్కరించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం తన నిబద్ధతను చాటుకున్నదని తెలిపారు. కార్మికుల జీతాల పెంపు కేవలం హామీ మాత్రమే కాదని, అది ప్రభుత్వ కమిట్‌మెంట్ అని వారు స్పష్టం చేశారు. పేద, మధ్యతరగతి ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఈ నిర్ణయం ద్వారా ప్రజా ప్రభుత్వంగా మరోసారి నిరూపించిందని పేర్కొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 1 కోటి 11 లక్షల మంది కార్మికులకు ఈ నిర్ణయం ప్రత్యక్ష ప్రయోజనం చేకూరుస్తుందని వివరించారు. ఈ కార్యక్రమంలో రాజగోపాలపేట సర్పంచ్ చేర్యాల వాణి కృష్ణ, ఏఎంసీ డైరెక్టర్ కుమ్మరోళ్ల ఐలయ్య, పిడిశెట్టి ప్రభాకర్, శ్యామ్ రెడ్డి, వల్యాద్రి రవీందర్ రెడ్డి, అజయ్, సదానందం, రాజ్ కిరణ్, మహేశ్, వెంకటేశ్, భాను తదితరులు పాల్గొన్నారు.



## విజయ్ కుమార్ ను ఘనంగా సన్మానించిన జిల్లా కాంగ్రెస్ పార్టీ నేతలు

**- TPCC SC డిపార్ట్మెంట్ స్టేట్ వైస్ చైర్మన్ ఐన తర్వాత మొదటిసారి సిద్దిపేట జిల్లాకు వచ్చిన విజయ్ కుమార్.**

**సిద్దిపేట టైమ్స్, సిద్దిపేట, మే 25**

కాంగ్రెస్ పార్టీ ఎస్సీ డిపార్ట్మెంట్ వైస్ చైర్మన్గా పదవి బాధ్యతలు తీసుకున్న అనంతరం మొదటిసారి సిద్దిపేట జిల్లా కేంద్రానికి వచ్చిన కొమ్ము విజయకుమార్ గారిని కాంగ్రెస్ పార్టీ సిద్దిపేట జిల్లా నాయకులు పెద్ద ఎత్తున బాణా సంచాలు కాల్చి స్వాగతం పలికారు. అనంతరం విజయ్ కుమార్ భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంద్కర్ గారి విగ్రహానికి పూలమాలవేసి మీడియాతో మాట్లాడుతూ ఓపికతో ఉంటే కాంగ్రెస్ పార్టీలో పదవులు వాటి అంతట అవే వస్తాయని గుర్తు చేసారు. కాంగ్రెస్ పార్టీ ఎస్సీ డిపార్ట్మెంట్ చైర్మన్ మానకొండూరు శాసనసభ సభ్యులు శ్రీ కవ్వంపల్లి సత్యనారాయణ గారి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీని మరింత ముందుకు తీసుకెళ్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో చిన్నకోడూరు మార్కెట్ కమిటీ చైర్మన్ మీసం మహేందర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దాస అంజయ్య,టిపిసిసి కార్యదర్శి మార్క సతీష్, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు ముద్దం లక్ష్మి,,కాంగ్రెస్ పార్టీ ఎస్సీ డిపార్ట్మెంట్ మాజీ జిల్లా వైస్ చైర్మన్లు పుట్ల ఏసు, కొత్తూరు నరహరి, జిల్లా కన్వీనర్లు ముత్యాల యాదగిరి, పుట్ల ప్రసాద్,INTUC జిల్లా అధ్యక్షులు వడ్లకొండ రవీందర్ గౌడ్, బూరుగుపల్లి సర్పంచ్ సడిమెల బాలయ్య, కవిత,టౌన్ అధ్యక్షులు బయ్యారం యాదగిరి, NSUI జిల్లా కార్యదర్శి భాను చందు, సీనియర్ నాయకులు బండమీది తిరుపతి, కాంగ్రెస్ పార్టీ నాయకులు కొమ్ము యాదగిరి,అత్మ కమిటీ డైరెక్టర్ బందేల కనకయ్య,తదితరులు పాల్గొన్నారు.